# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 261 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 21 జనవరి 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 261 21-01-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




**ఇకపై నితిన్ నబినే నా బాస్..** 2 లో..

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలి

**ఓ తరం అభివృద్ధి చెందేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలి**

**లోకల్ బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేసేందుకు ఎంఎసచవతీతీచంఈలకు ప్రొత్సాహం**

**దావోస్ వేదికగా ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంపై జరిగిన చర్చలో సీఎం చంద్రబాబు**

**ప్రపంచ ఆర్థిక సదస్సులో జరిగిన చర్చా వేదికలో ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానానికి కితాబు**



దావోస్, (అమరావతి) జనవరి 20 ; (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అభివృద్ధి అనేది ఏ ఒక్కరికో పరిమితం కాకూడదని... అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి... అందరికీ అభివృద్ధి ఫలాలు అందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ ఉద్దేశ్యంతోనే ఏపీ ప్రభుత్వం ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు తన పర్యటనలో భాగంగా రెండో రోజైన మంగళవారం నాడు వివిధ పారిశ్రామిక వేత్తలతో భేటీ

- తరువాయి 2లో..

# విదేశీ పెట్టుబడులకు సురక్షిత గమ్యస్థానం ఇండియానే..

- నేషన్ ఫస్ట్ అన్నదే టీమ్ ఇండియా నినాదం
- రాష్ట్రాలుగా వేరైనా... దేశంగా మేం అంతా ఒక్కటే
- సంపదతో పాటు ప్రజల జీవన ప్రమాణాలపైనే మా దృష్టి
- దావోస్‌లో కేంద్ర మంత్రులు, సీఎంలు, మంత్రులతో కలిసి ఇండియా లాంజ్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



దావోస్, (అమరావతి) జనవరి 20 ; (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రపంచ వ్యాప్తంగా విదేశీ పెట్టుబడులకు సురక్షిత గమ్యస్థానం భారతదేశమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపే చూస్తున్నాయని ఆయన అన్నారు. దేశం వేగంగా మార్పు



చెందుతోందని స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక దావోస్?లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్?ను కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులతో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. పార్టనర్ విత్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన ఈ ఇండియా లాంజ్?లో కొద్దిసేపు సమావేశం అయ్యారు. కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తి చాటేలా టీమ్ ఇండియాగా అంతా కలిసి పనిచేద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. దేశంలోని వేర్వేరు రాష్ట్రాల నుంచి వచ్చినా అందరం భారత దేశానికే ప్రాతినిధ్యం వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రాలుగా పోటీ పడినా దేశంగా ఒక్కటిగానే ఉన్నామని

- తరువాయి 2లో..

## రాష్ట్రంలో యువతకు ఏఐ, క్వాంటం..

# సైబర్ సెక్యూరిటీలో శిక్షణ

**10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని ఐబీఎం సీఈవోను కోరిన సీఎం**

**క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు ఆహ్వానం**

**దావోస్‌లో దిగ్గజ కంపెనీల సీఈవోలతో సీఎం చంద్రబాబు భేటీ**




దావోస్, (అమరావతి) జనవరి 20 ; (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో యువతను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం, సైబర్ సెక్యూరిటీ నిపుణులుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐబీఎం చైర్మన్, సీఈవోను కోరారు. దావోస్ పర్యటన రెండోరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్?తో కలిసి ఐబీఎం చైర్మన్ అర్వింద్ కృష్ణ తో సమావేశం అయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా ఏఐ, క్వాంటం, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో రాష్ట్ర యువతకు శిక్షణ ఇవ్వడంపై చర్చించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 50 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం, సైబర్ సెక్యూరిటీలో శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఇందులో భాగంగా 10 లక్షల మంది ఆంధ్రప్రదేశ్ లోని యువతకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. అమరావతిలో ఐబీఎం భాగస్వామ్యం తో ఏర్పాటు చేస్తున్న క్వాంటం కంప్యూటింగ్ సెంటర్? పైనా ఈ సమావేశంలో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్? సెంటర్? నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల పై సానుకూలంగా

- తరువాయి 2లో..



# పోలవరం ప్రాజెక్ట్‌లో రెండోరోజు విదేశీ నిపుణుల బృందం పర్యటన

పోలవరం (ఏలూరు) : జనవరి 20 ; (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పోలవరం ప్రాజెక్ట్‌లో విదేశీ నిపుణుల బృందం రెండో రోజు పర్యటన మంగళవారం కొనసాగుతోంది. విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గర్, డేవిడ్ బిపాల్, జియాన్ ఫ్రాంకో డి సీకోలతో పాటు కేంద్ర జల వనరుల శాఖలోని వివిధ విభాగాల సీనియర్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. రెండో రోజు మధ్యాహ్నం వీరు మెయిన్ డాం గ్యాప్ 2 ఇసుక రీచ్, మెటీరియల్ లభ్యత మొదలైన వాటిని పరిశీలిస్తారు .అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులతో సమావేశమై తొలి రోజు ఫీల్డ్? లో తమ దృష్టికి వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వర రావు, ఈ ఎన్‌సికె నరసింహమూర్తి, పోలవరం ప్రాజెక్ట్ ఎస్ ఈ ఆర్ రామచంద్ర రావు, ఎం ఈ ఐ ఎల్ జనరల్ మేనేజర్ ఏ గంగాధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మురళి పమ్మి, తదితరులు అంతర్జాతీయ నిపుణుల బృందంతో పాటు కేంద్ర జలవనరుల శాఖ అధికారులకు వివరాలు అందించారు. వారి వివరాలతోపాటు తాము ఫీల్డ్లో సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించుకొని సందేహాలు తీర్చుకున్నారు. ఈ బృందంలో కేంద్ర ప్రభుత్వ అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి , మనీష్ రాథోర్, గౌరవ్ తివారి,



హేమంత్ గౌతమ్, సిఎస్ అధికారులు మనీష్ గుప్తా , రవి అగర్వాల్ , సీడబ్ల్యూపీఆర్ఎస్? ప్రతినిధి వి ఎస్.రామారావు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, డైరెక్టర్ కె శంకర్, ఎన్? ఐ ఆర్? ఎం డైరెక్టర్ అజయ్ కుమార్ నైతాని ఉన్నారు.

## ‘వివేకా’ హత్య కేసు

# విచారణ వాయిదా


న్యూఢిల్లీ బ్యూరో : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు తీర్పును వివేకా కుమార్తె సునీత నర్రెడ్డి సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్?ను మంగళవారం జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది.



వివేకా హత్య కేసులో తదుపరి విచారణ అవసరమని భావిస్తున్నారా అని సిబిఐని ధర్మాసనం ప్రశ్నించింది. ఏఏ అంశాలపై తదుపరి విచారణ అవసరమో స్పష్టంగా చెప్పాలని కోరింది. ఎవరిని కస్టడీలోకి తీసుకొని విచారించాలని అనుకుంటున్నారో కూడా చెబితే దాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను ధర్మాసనం ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

# ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి...

- ఏపీలో మాత్రం స్థిరమైన ప్రగతి: దావోస్?లో మంత్రి నారా లోకేశ్
- దావోస్ వేదికగా ఏపీ ఇన్నోవేషన్ విజన్
- మంత్రి నారా లోకేశ్ కీలక ప్రసంగం
- ఆవిష్కరణ-పరిశ్రమ మధ్య అంతరాలు తొలగిస్తామని వెల్లడి
- రతన్ టాటా హబ్‌తో స్టార్టప్‌లకు ఊతం
- దావోస్‌లో ఏపీ ప్రగతిని వివరించిన లోకేశ్




దావోస్, (అమరావతి) జనవరి 20 ; (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆవిష్కరణకు, పరిశ్రమకు మధ్య ఉన్న అంతరాలను తొలగించి, దీర్ఘకాలిక రాబడులు ఇచ్చే విశ్వసనీయమైన ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ఆంధ్రప్రదేశ్?లో నిర్మిస్తున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) సదస్సులో భాగంగా, “ధృడమైన ఆవిష్కరణల కోసం పెట్టుబడులను బలోపేతం చేయడంలో మనం ఎక్కడ?” అనే అంశంపై జరిగిన చర్చాగోష్టిలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఆవిష్కరణలకు పెట్టుబడులు ఎందుకు కొరవడుతున్నాయి, ఈ కారణంగా ఇన్నోవేషన్ ఎలా నిలిచిపోతోంది, ఈ సమస్యను అధిగమించడానికి అంతర్జాతీయంగా ఎలా దృష్టిసారించాలనే అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

**ప్రపంచ పెట్టుబడులపై ఉద్రిక్తతల ప్రభావం**

అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక విభజన, పర్యావరణ సంక్షోభాలు ఆవిష్కరణల రంగంలో పెట్టుబడులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్?మెంట్ (ఖచీజూూణ) నివేదికను ఉటంకిస్తూ, 2024లో అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులు భారీగా తగ్గాయని గుర్తుచేశారు. కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం నిలకడగా ముందుకెళుతోందని, అందుకు తమ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని స్పష్టం చేశారు. పునరుత్పాదక శక్తి ప్రాజెక్టుల్లో 31 శాతం, నీరు-స్వచ్ఛత రంగాల్లో 30 శాతం, వ్యవసాయ-ఆహార రంగాల్లో 19 శాతం చొప్పున పెట్టుబడులు తగ్గడం ఆందోళనకరమని అన్నారు. లాభాలపైనే దృష్టి పెట్టే ప్రైవేట్ సంస్థలు ప్రాథమిక పరిశోధనలపై తక్కువగా ఖర్చు చేస్తాయని,



- తరువాయి 2లో..

# సంక్రాంతి ప్రయాణాలతో పెరిగిన ఆర్టీసీ ఆదాయం

- పండగ ప్రయాణాలతో భారీగా పెరిగిన ఆదాయం
- ఉమ్మడి ఎన్టీఆర్ జిల్లాలో 12 రోజుల్లో రూ.18.19 కోట్ల రాబడి
- 735 ప్రత్యేక బస్సులు -ఇవికాక 1,012 వరకు సాధారణ సర్వీసులు




అమరావతి జనవరి 20 ; (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**సంక్రాంతి ప్రయాణాలు ఆర్టీసీకి భారీ ఆదాయం తెచ్చిపెట్టాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో జనవరి 8 నుంచి 19 వరకు నడిపిన బస్సు సర్వీసులకు రూ.18.19 కోట్ల మేర ఆదాయం వచ్చింది. స్త్రీశక్తి నేపథ్యంలో గతేడాదితో పోలిస్తే రాబడి భారీగా పెరిగింది. సెలవులకు ముందు, తర్వాత వారాంతాలు రావడం కూడా ఆర్టీసీకి కలిసి వచ్చిందని అధికారులు చెబుతున్నారు.**

వారాంతాలు స్త్రీశక్తితో రాబడి: ఉమ్మడి కృష్ణా జిల్లాలో పండగ ప్రయాణాలకు సగటున రోజుకు 735 ప్రత్యేక బస్సులు నడిపారు. ఇవికాక 1,012 వరకు సాధారణ సర్వీసులు తిప్పారు. బస్సులు సుమారు 40 లక్షల కిలోమీటర్లు ప్రయాణించాయి. జనవరి 10 నుంచి 13 వరకు ఎక్కువ బస్సులు కేటాయించారు. ఈ రోజుల్లో ఉమ్మడి జిల్లాలో రోజుకు వెయ్యి బస్సులు తిరిగాయి. రోజుకు రూ.1.5-2 కోట్ల ఆదాయం వచ్చింది. సెలవులకు అనుబంధంగా వారాంతాలు రావడంతో ఎక్కువ రోజులు ప్రత్యేక బస్సులు నడిపే అవకాశం వచ్చింది. దీంతో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విశాఖ, రాయలసీమ తదితర ప్రాంతాలకు ప్రత్యేక సర్వీసులు నడిపారు. గత ఏడాది ఇదే స్థాయిలో బస్సులు నడపగా 12 రోజులకు రూ.15.15 కోట్లు ఆదాయం రాగా ఈసారి రూ.3.04 కోట్లు పెరిగి రూ.18.19 కోట్లకు చేరింది. ఎన్టీఆర్ జిల్లా నుంచి రూ.15.53 కోట్లు, కృష్ణా జిల్లా నుంచి రూ.2.66 కోట్లు రాబడి వచ్చింది. ఆదాయం పెరగడానికి వారాంతాలు, ఆదివారం అమావాస్య

- తరువాయి 2లో..

# ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి: పవన్ కల్యాణ్

- ఉగాది నుంచి 50% గ్రీన్ కవర్ ప్రాజెక్టు అమలుకు పవన్ ఆదేశం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యం
- ప్రాజెక్టులో అన్ని ప్రభుత్వ శాఖలు భాగస్వాములు కావాలని స్పష్టం
- కాలుష్యాన్ని నియంత్రించే, స్వజాతి మొక్కలకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశం



అమరావతి జనవరి 20 ; (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యంగా చేపట్టిన ‘గ్రీన్ కవర్’ ప్రాజెక్టును ఉగాది నుంచి అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) పండుగలోపు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలూ త్రికరణ శుద్ధిగా పాలుపంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ‘50% గ్రీన్ కవర్’ ప్రాజెక్టుపై అటవీ, పర్యావరణ శాఖలతో పాటు వివిధ శాఖల

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఇకపై నితిన్ నబినే నా బాస్..

- నేను కార్యకర్తను మాత్రమే: ప్రధాని మోదీ
- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని



న్యూఢిల్లీ

బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ (46) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో ఈ పదవిని చేపట్టిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. "ఇకపై పార్టీ వ్యవహారాల్లో నితిన్ నబిన్ నా బాస్, నేను ఒక సాధారణ కార్యకర్తను మాత్రమే" అని మోదీ పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. నూతన అధ్యక్షుడిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను" అని మోదీ అన్నారు. "వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబిన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్ కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది" అని ప్రధాని ప్రశంసించారు. అటల్ జీ, అద్వానీజీ నుంచి జేపీ నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. పార్టీకి మార్గనిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో బీజేపీ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎలక్టోరల్ కాలేజ్ నితిన్ నబిన్?ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

# పెట్టుబడులకు ఏపీని మించింది లేదు

## రాష్ట్రానికి రండి... పరిస్థితులు గమనించండి

**దావోస్ వేదికపై పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు**

**'ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్' అంశంపై సీఎం ప్రసంగం**



**దావోస్, జనవరి 20 : (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏపీని మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని, పారిశ్రామికవేత్తలకు రాష్ట్రం అతిపెద్ద మార్కెట్ అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్?లోని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికపై అన్నారు. ఏపీకి వచ్చి రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తోన్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా పరిశీలించాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను చూశాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని, అందులో ఏపీ మొదట నిలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. దావోస్ పర్యటనలో రెండో రోజు జరిగిన 'ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్' అంశంపై సీఐఐ బ్రేక్ ఫాస్ట్ సెషన్?లో సీఎం ప్రసంగించారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్టు చెప్పారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఇంధనం, డిజిటల్ ఇన్ ఫ్రా, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులకు నెలకొన్న అవకాశాలపై సెషన్?లో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, తదితర రంగాల్లో పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి వివరించారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఏపీ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామిక వేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ తదితర అంశాలపై దృష్టి పెట్టినట్టు చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా సహకరిస్తోందని, వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోను డ్రోన్లను ఉపయోగిస్తామని సీఎం చెప్పారు. 2026?లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీ నుంచి లాంచ్ చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. 1,054 కిలోమీటర్ల సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీ బలమని చెప్పారు. వచ్చే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందన్నారు.

లిబిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్ ఆంధ్రప్రదేశ్‌లి

'దశాబ్దాలుగా దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నాను. దావోస్?కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటాను. కొత్త ఆలోచనలు పంచుకుంటాను. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తాను. దావోస్?లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్?గా మారుస్తున్నాం. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుంది. సంపద సృష్టి జరుగుతుంది. భారతీయులు... అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. మరే దేశంలో లేని యువశక్తి భారత్?లో ఉంది. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉంది. గతంలో పారిశ్రామికవేత్తలను ఏపీకి తీసుకురావాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవు. తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూల అంశంగా మారాయి. ప్రతీ రంగంలో నిర్దిష్ట లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. 'కలిసి ఎదుగుదాం... కలిసి పయనిద్దాం... భవిష్యత్?ని కలిసి నిర్మిద్దాం...' అని ముఖ్యమంత్రి అన్నారు. బ్రేక్?ఫాస్ట్ సెషన్?లో సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీపీఓ, కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ సహా విదేశీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. సెషన్?కి హాజరైన జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల దగ్గరకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు.




# ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై పార్థసారధి ఆగ్రహం

**ఏలూరు, జనవరి, 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో . 14 రోజుల క్రితం మహిళకు డెలివరీ చేసిన వైద్యులు. కుట్లు విడిపోయి 5 రోజులైనా, ఆసుపత్రిలో బాధితురాలికి వైద్య సిబ్బంది కుట్లు వేయకపోవడంతో బాలింత సుబ్బలక్ష్మి నరకయాతనను తెలుసుకున్న మంత్రి పార్థసారధి జరిగిన సంఘటనపై ఆసుపత్రి వైద్యులను ఫోన్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి అత్యవసరంగా వైద్య సేవలందించాలని ఆసుపత్రి ఆర్.ఎం.ఓ ని మంత్రి ఆదేశించారు. జరిగిన సంఘటనపై విచారణ చేసి, బాధిత మహిళకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను మంత్రి పార్థసారధి ఆదేశించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రాధాన్యతని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతని నిర్లక్ష్యం చేసి, నిరుపేదలకు వైద్య సేవలందించడంలో అలసత్వం వహించేవారిని ఉపేక్షించేది లేదన్నారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై సవివరమైన నివేదిక అందించాలని డిసిహెచచవతీతీచస్ ను మంత్రి ఆదేశించారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని, విధులపట్ల నిర్లక్ష్యం వహించే వైద్యులు, వైద్య సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖాధికారులను మంత్రి పార్థసారధి ఆదేశించారు.



# భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు..

## 9 లక్షల కోట్లు ఆవిరి



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్? అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్? ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి. ఈ క్రమంలోనే సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. మదుపర్ల సంపద దాదాపు ఒక్కరోజులోనే రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్?ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9.46 లక్షల కోట్లు క్షీణించి రూ.455.7 లక్షల కోట్లకు చేరింది.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలి

అయ్యారు. వివిధ చర్చా వేదికల్లో పాల్గొన్నారు. దీంట్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంపై ప్రపంచ ఆర్థిక సదస్సులో చర్చ జరిగింది. ఈ చర్చా వేదికలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానాన్ని తెచ్చి ఏపీ ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి చొరవ తీసుకుందని చర్చా వేదికలో పాల్గొన్న ప్రతినిధులు కితాబు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా అభివృద్ధి సాధించేలా... ఆదర్శవంతంగా ఉండే విధానాన్ని తీర్చిదిద్దారని ఏపీ సీఎంను ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..."అభివృద్ధిలో అందర్నీ భాగస్వాములను చేసే ఉద్దేశ్యంతోనే ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానం తెచ్చాం. ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజలకు మేలు జరగాలి... ఓ తరం అభివృద్ధి చెందాలి. నా ఆలోచన ఎప్పుడూ ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోణంలోనే ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉండే టెక్నాలజీలను, పరిణామాలను అందిపుచ్చుకునేలా ఆలోచన చేయాలి. భారతదేశం ఇప్పుడు ఉత్పత్తి రంగం వైపు వేగంగా అడుగులు వేస్తోంది. దాన్ని అందిపుచ్చుకునే దిశగా మేం ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానం తెచ్చాం."అని సీఎం వెల్లడించారు.

**గైడెన్స్ ఇస్తున్నాం... ఇన్ఫ్రా ఏర్పాటు చేస్తున్నాం...**

"ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ అనే విధానం తేవడమే కాదు... దానికి అవసరమైన గైడెన్స్ ఇస్తున్నాం, మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేస్తున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్ కంపెనీలకు, ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ ద్వారా పారిశ్రామికవేత్తలు కావాలనుకునే వారికి గైడెన్స్ ఇస్తాం. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఇన్ఫ్రాను సిద్ధం చేస్తున్నాం. అలాగే వినూత్న ఆలోచనలతో ఉన్న వారిని ప్రోత్సహించేందుకు పీ-4 అనే వ్యవస్థను కూడా ఏర్పాటు చేశాం. పీ4 ద్వారా పేదరికాన్ని తగ్గించడంతోపాటు... కొత్త ఆలోచనలు ఉన్న వారికి చేయూత ఇచ్చే విధంగా కూడా వ్యవస్థను తీర్చిదిద్దాం. ఎంఎసచవతీతీచంఈలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా పారిశ్రామికాభివృద్ధిని ప్రమోట్ చేస్తున్నాం. గతేడాది మహిళా దినోత్సవం నాడు లక్ష మందిని మహిళా పారిశ్రామిక వేత్తలను చేస్తామని ప్రకటించాం.. పురోగతి సాధించాం. ఇదే విధంగా విడతల వారీగా మహిళలను పారిశ్రామిక వేత్తలను చేసేలా ప్రోత్సహిస్తాం.

**ఉత్పత్తి ముఖ్యం... బ్రాండింగ్ అంతకంటే ముఖ్యం**

"ఏపీలో 10 లక్షల మందికి ఏఐ, క్వాంటం టెక్నాలజీలో శిక్షణ ఇవ్వాలని ఐబీఎంను కోరాను. నైపుణ్యం ఉన్న మానవవనరులను కంపెనీలకు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇలా చేయగలిగితేనే రాష్ట్రాభివృద్ధితోపాటు.. ప్రజలు కూడా అభివృద్ధి సాధించగలుగుతారు. ఎన్నో రంగాల్లో అభివృద్ధి జరుగుతుంది... చాలా పరిణామాలు చోటు చేసుకుంటాయి... అదనపు విలువ జోడించినప్పుడే అభివృద్ధి ఫలాలు అందుకోగలం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు వాల్యూ ఎడిషన్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. పారిశ్రామికవేత్తలుగా ఎదిగాక.. ఉత్పత్తులను తయారు చేయడమే కాదు.. వాటికి బ్రాండింగ్ కూడా ముఖ్యం. ఏపీ ఉత్పత్తులకు బ్రాండింగ్ వచ్చేలా మేం కృషి చేస్తున్నాం. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి వచ్చే వారిని మేం అతిథుల్లా చూస్తాం.. గౌరవిస్తాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో అనుమతులు ఇస్తాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

## విదేశీ పెట్టుబడులకు సురక్షిత గమ్యస్థానం ఇండియానే..

వివరించారు. పరస్పరం సహకారం అందించుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా వేగంగా రూపాంతరం చెందుతోందని అన్నారు. వచ్చే రెండేళ్లలో ప్రపంచంలో భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని.. 2047 నాటికి అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. శక్తివంతమైన నేత ప్రధాని నరేంద్ర మోదీ భారత దేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పామని సీఎం స్పష్టం చేశారు.

**సంపదతో పాటు జీవన ప్రమాణాలు కీలకం**

అభివృద్ధిలో సంపద సృష్టి అత్యంత కీలకమే అయినా ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఏపీలో ప్రజలందరి జీవన ప్రమాణాలు పెంచడానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రపంచం ఎలా ముందుకు వెళ్తోందో నేర్చుకునేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో వీలుంటుందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అంతా గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్, గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ రమేశ్ కుమార్ సంఘవి, కేరళ మంత్రి పి. రాజీవ్, యూపి మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా, తెలంగాణా మంత్రి డి. శ్రీధర్ బాబు, పొంగులేటి సుధాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్రంలో యువతకు ఏఐ, క్వాంటం.. సైబర్ సెక్యూరిటీలో శిక్షణ

స్పందించిన ఐబీఎం సీఈవో వీటిని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్? ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. విశాఖలో 'గూగుల్ ఏఐ డేటా సెంటర్' నిర్మాణంపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఎలాంటి జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ నిర్మాణం లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రోపర్టీ ఆర్గనైజేషన్(ఔఖూఉ) డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్, డైరెక్టర్ అనిల్ మూర్తితోనూ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఆవిష్కరణలకు ప్రోత్సాహం, మేధోసంపత్తి హక్కుల రక్షణ, స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి, పరిశోధన--అభివృద్ధి, పేటెంట్ వ్యవస్థ బలోపేతం చేయడం లాంటి అంశాలపై చర్చించారు. ఆర్థిక వృద్ధికి ఆవిష్కరణలు కీలకమని ఆంధ్రప్రదేశ్?ను నాలెడ్జ్ ఎకానమీ, ఇన్నోవేషన్ ఆధారిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో స్టార్టప్ వ్యవస్థకు డబ్లుఐపీఓ సహకారం అందించాలని సీఎం ప్రతిపాదించారు.

**ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి...**

ఈ అంతరాన్ని ప్రభుత్వాలే పూరించాలని సూచించారు. ప్రభుత్వాలు గ్రాంట్లు, ఆర్ అండ్ డి సబ్సిడీలు, వ్యూహాత్మక రంగాల్లో నేరుగా పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆవిష్కరణలకు అవసరమైన ఎకోసిస్టమ్?ను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు.

**స్వల్పకాలిక ప్రయోజనాలు కాదు.. దీర్ఘకాలిక నమ్మకమే ముఖ్యం**

పెట్టుబడులను ఆకర్షించడం అంటే కేవలం కొన్ని సంస్థలను తీసుకురావడం కాదని, ఆవిష్కరణలకు అవసరమైన స్థిరమైన పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడమని లోకేశ్ అన్నారు. "భారత్?లో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిన ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన మేము, స్వల్పకాలిక ప్రోత్సాహకాల కన్నా నమ్మకం, సామర్థ్యం, దీర్ఘకాలిక నిబద్ధత ఉంటేనే ఆవిష్కరణలు వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నాం" అని ఆయన తెలిపారు. ఈ దిశగా తమ ప్రభుత్వం నిర్మాణాత్మక చర్యలు చేపట్టిందని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్?లకు అండగా నిలుస్తోందని వివరించారు. విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్, సిస్కో, ఎల్‌డటీ టెక్నాలజీ సర్వీసెస్ వంటి దిగ్గజాలతో కలిసి ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు, పరిశోధన-అభివృద్ధి (=డఱ)పై నేరుగా పెట్టుబడులు పెడుతున్నామని, దీనివల్ల వినూత్న ఆలోచనలు వేగంగా స్టార్టప్?లుగా మారుతున్నాయని పేర్కొన్నారు.

**ప్రతిభ, పాలనే మా బలం**

కేవలం పరిశ్రమలపైనే కాకుండా, ప్రతిభపైనా పెట్టుబడులు పెడుతున్నామని లోకేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్?లోని స్థానిక ప్రతిభావంతులు ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలు చూపగలరన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇందుకోసం పారిశ్రామిక క్లస్టర్లలో ఆర్ అండ్ డిని ఏకీకృతం చేస్తూ, ప్రపంచ భాగస్వాములకు విశ్వసనీయమైన వేదికగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అనిశ్చితి లేని పారదర్శక పాలసీలు, డిజిటల్ గవర్నెన్స్, పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన ఎస్క్రో మెకానిజం వంటివి స్థిరమైన ఆవిష్కరణలకు ఊతమిస్తున్నాయని వివరించారు. ఈ విధానాల వల్లే కేవలం 18 నెలల వ్యవధిలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ూఔూదీ) ద్వారా రూ.8.75 లక్షల కోట్ల (97 బిలియన్ డాలర్లు) విలువైన 211 ప్రాజెక్టులను ఆమోదించామని, వీటి ద్వారా 8.36 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని తెలిపారు.

**త్రిముఖ వ్యూహంతో ముందుకు**

ఏపీ ప్రభుత్వం త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగుతోందని లోకేశ్ వివరించారు. ఇందులో భాగంగా వివిధ రంగాలకు సంబంధించిన క్లస్టర్ల వారీగా అభివృద్ధి, విశ్వవిద్యాలయాలు-నైపుణ్య సంస్థలతో పరిశ్రమలను అనుసంధానించడం, దీర్ఘకాలిక విలువను సృష్టించే విధానాలను రూపొందించడంపై దృష్టి సారించామన్నారు. ప్రభుత్వం, పారిశ్రామిక సంస్థలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేసే 'ట్రిపుల్ హెలిక్స్ మోడల్' ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. క్లీన్ ఎనర్జీ రంగంలో 2047 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి, 167 గిగావాట్ల క్లీన్ ఎనర్జీని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. క్వాంటమ్ కంప్యూటింగ్ కోసం క్వాంటమ్ వ్యాలీ, దేశంలోనే తొలి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీ వంటి భవిష్యత్ టెక్నాలజీ ప్రాజెక్టులను కూడా చేపడుతున్నట్లు వెల్లడించారు.

# ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి: పవన్ కల్యాణ్

ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనం నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం పచ్చదనం ఉండగా, వచ్చే నాలుగేళ్లలో దీనిని 37 శాతానికి పెంచాల్సి ఉందని, ఇందుకోసం 9 లక్షల హెక్టార్లలో మొక్కలు నాటాలని వివరించారు. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పవన్ సూచించారు. పరిశ్రమల శాఖ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటాలని, తీర ప్రాంతాల్లో ఉప్పునీటిని, పెనుగాలులను తట్టుకునే స్థానిక జాతుల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టును కూడా సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే పండ్ల మొక్కలు, కాలువ గట్ల వెంబడి మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, బడ్జెట్ కేటాయింపులపై ఆయనతో చర్చిస్తానని పవన్ అన్నారు. ఫిబ్రవరి 5న జరిగే తదుపరి సమావేశానికి పూర్తిస్థాయి ప్రణాళికలతో రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ప్రయాణాలతో పెరిగిన ఆర్టీసీ ఆదాయం

కావడంతో కొందరు సోమవారమూ ప్రయాణాలు చేశారు. స్త్రీ శక్తి పథకం నేపథ్యంలో మహిళా ప్రయాణికులు ఈసారి బస్సుల్లో ప్రయాణానికి మొగ్గు చూపారు. పండగ ప్రయాణాల్లో స్త్రీశక్తి అనుమతి ఉన్న బస్సుల్లో 70 శాతంపైగా మహిళా ప్రయాణికులున్నారు.

**ఆదాయం (రూ. కోట్లలో)**

| జిల్లా | నిరుడు | ఈ ఏడాది | పెరుగుదల |
|---|---|---|---|
| ఎన్టీఆర్ | 12.83 | 15.53 | 2.7 |
| కృష్ణా | 2.32 | 2.66 | 0.34 |

**లాభాల బాటలో ఆర్టీసీ -**

**మూడు నెలల్లో కొత్త బస్సులు**

గత వైఎస్సార్సీపీ సర్కారు చర్యలతో కుదేలైన ప్రజారవాణా వ్యవస్థను కూటమి ప్రభుత్వ చర్యలు గట్టెక్కిస్తున్నాయి. స్త్రీశక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుతో వెలవెలబోయిన గ్రామీణం, నగరాల్లోని ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు కళకళలాడుతున్నాయి. రాయితీ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.2 వేల కోట్లకు పైగా ఆర్టీసీకి తిరిగి చెల్లించనుండటంతో రాబడి గణనీయంగా పెరగనుంది. ఆర్టీసీకి పూర్వపు కళను తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసిన సంగతి తెలిసిందే.ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన ఆర్టీసీ గ్రామీణ ప్రాంత బస్సులు వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో డిపోలకే పరిమితమయ్యాయి. కొత్త బస్సులను ప్రవేశపెట్టి సంస్థకు తోడ్పాటు ఇవ్వాల్సింది పోయి ప్రైవేటు వాహనాలకు విచ్చలవిడిగా అనుమతులివ్వడంతో ఐదేళ్లలో అనేక గ్రామాలకు బస్సు సర్వీసులు నిలిచిపోయాయి. బస్సుల్లేని కారణంగా పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణిస్తూ జరిగిన ప్రమాదాలకు లెక్కేలేదు. సురక్షిత ప్రయాణాన్ని అందించడం సహా ఆర్టీసీకి ఊపిరిపోయడమే లక్ష్యంగా ప్రభుత్వం తెచ్చిన స్త్రీశక్తి పథకానికి విశేష స్పందన దక్కుతోంది. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించే మహిళలంతా ఇప్పుడు కుటుంబాలతో సహా ఆర్టీసీ బస్సెక్కుతున్నారు. పైసా ఖర్చు లేకుండా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుతున్నారు. ఆగస్టు 15 నుంచి పథకం ప్రారంభం కాగా పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సులు కిటకిటలాడుతున్నాయి. గతంలో 50 శాతం ఆక్యుపెన్సీ గగనమయ్యే సర్వీసుల్లో ఇప్పుడు 75 శాతం సరాసరి నమోదవుతోందని అధికారులు చెబుతున్నారు.

# సంపాదకీయం

# నవ లోకం... మన కోసం!

**గతాన్ని సమీక్షించుకుంటూనే, రాబోయే కాలంలో శాస్త్ర, పరిశోధన రంగాల్లో భారత్ ఎటువంటి అద్భుతాలు సృష్టించనున్నది, ప్రపంచ యవనికపై మన దేశం ఏ ఏ మైలురాళ్లను అధిగమించబోతోంది అనే అంశాలను తరచి చూడాల్సిన సమయమిది. శాస్త్ర -- సాంకేతిక రంగంలో ఆవిష్కరణలు ఒక్కోసారి యాదృచ్ఛికంగా జరుగుతుంటాయి. ఎక్స్--రే వంటివి కనిపెట్టడాలు అనుకోకుండా జరిగినవే అయినా, భారీ ప్రాజెక్టులు మాత్రం పక్కా ప్రణాళికతోనే పట్టా లెక్కుతాయి. ఏళ్ల తరబడి సాగే కఠోర శ్రమ, వ్యూహాల ఫలితంగానే ఆ యా రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది.**

1969 తర్వాత మళ్లీ ఇప్పుడు జాబిల్లిపై మనిషిని దించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. 'నాసా' చేపట్టిన 'ఆర్టిమిస్' కార్యక్రమం ద్వారా వ్యోమగాములను చంద్రుడి పైకి పంపే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. మరోవైపు చైనా సైతం తన 'ఛాంగ్ ఈ--7' ప్రయోగం ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధనలకు సిద్ధమైంది. సూర్యరశ్మి సోకని ఈ ప్రాంతంలో ఘనీభవించిన నీటి జాడలు ఉన్నట్లు తేలడంతో ప్రపంచ దేశాల్లో ఆసక్తి పెరిగింది. చైనా ఈ ఏడాదే 'జున్టియాన్' టెలిస్కోపును, 'మెంగ్‌ఝౌ--1' వ్యోమ నౌకను పరీక్షించనుంది. 2026 నాటికి 'లాంగ్ మార్చ్--10' ద్వారా చంద్రుడిపైకి వ్యోమగాములను పంపాలన్నది చైనా లక్ష్యం.

అంతరిక్ష రక్షణ విషయానికొస్తే, నాసా 'డార్ట్' తరహాలోనే ఒక సరికొత్త ప్లానెటరీ డిఫెన్స్ ప్రయోగాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా '2015 ఎక్స్‌ఎఫ్261' అనే ఖగోళ శకలాన్ని నేరుగా ఢీకొట్టి దాని మార్గాన్ని మళ్లించే ప్రయత్నం చేయనున్నారు. గతంలో ఒక భారీ గ్రహశకలం భూమిని ఢీకొట్టడం వల్లనే రాక్షసబల్లులు అంతరించినట్లు శాస్త్రవేత్తలు చెబుతుంటారు. భవిష్యత్తులో అటువంటి ముప్పులు రాకుండా ఉండటంతో పాటు, ఆయా గ్రహశకలాల్లో ఉండే అరుదైన ఖనిజాలను మన అవసరాలకు వాడుకోవడం ఈ ప్రయోగం ప్రధాన ఉద్దేశం. కిలోమీటరు పొడవుండే ఉల్కా శకలాలను ఒడిసిపట్టి ఆర్థిక ప్రయోజనాలు పొందడం ఇప్పుడు శాస్త్రవేత్తల ముందున్న సవాలు. భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మానవసహిత అంత రిక్ష ప్రయోగం 'గగన్ యాన్ 'కు 2026 సంవత్సరం చాలా కీలకం కానుంది. అసలు ప్రయోగానికి ముందు సిబ్బంది లేకుండా అనేక ప్రయోగాలు నిర్వహించనున్నట్లు ఇస్రో ఇప్పటికే ప్రకటించింది. హ్యూమనాయిడ్ రోబో 'వ్యోమమిత్ర', అత్యవసర పరిస్థితుల్లో వ్యోమనౌక నుంచి సురక్షితంగా బయటపడేందుకు ఉద్దేశించిన క్రూ ఎస్కేప్ సిస్టమ్, ప్యారాచ్యూట్ వ్యవస్థ పనితీరు, గగన్ యాన్ క్యాప్సూల్‌ను కక్ష్య వరకూ తీసుకెళ్లడం వంటివన్నీ ఉన్నాయి. 'బ్లూ ఆరిజిన్' తన హెవీ లాంచర్‌తో జాబిల్లిపైకి అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. మొత్తమ్మీద ఈ ఏడాది అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేట్ కంపెనీల అంతరిక్ష ప్రయోగాలు, జాబిల్లి యాత్రలు చాలానే ఉన్నాయన్నమాట. భారతదేశం దశాబ్దాల క్రితం మొదలుపెట్టిన మూడంచెల అణు శక్తి కార్యక్రమం ఈ ఏడాది కీలకదశకు చేరనుంది. చెన్నై సమీపంలోని కల్పాక్కం అణువిద్యుత్ కేంద్రంలోని ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ (పీఎఫ్‌బీఆర్) ఈ ఏడాది పని చేయడం మొదలుపెడు తుంది. ముందుగా ప్రయోగాత్మకంగా మొదలై... ఈ ఏడాది చివరి కల్లా పూర్తిస్థాయిలో పనిచేస్తుందని అంచనా. దేశంలో విస్తృతంగా లభ్యమయ్యే థోరియంను ఇంధనంగా ఉపయోగిస్తుందీ రియాక్టర్. విజయవంతమైతే దేశ ఇంధన భద్రత మరింత పటిష్ఠమవుతుంది.

దేశం మూడు దిక్కులా ఆవరించిన విశాల సముద్రాన్ని మానవ ప్రయోజనాలకు సద్వినియోగం చేసుకోవాలన్న భారతదేశ ఆశయం ఈ ఏడాది కార్యాచరణ దిశగా అడుగులు వేయనుంది. సముద్రయాన్‌లో భాగంగా పూర్తి స్వదేశీ టెక్నాలజీతో నిర్మించిన 'మత్స్య-- 6000' జలాంతర్గామి ముగ్గురు శాస్త్రవేత్తలను ఆరువేల మీటర్ల లోతు వరకూ తీసుకెళ్లనుంది. సముద్ర మట్టంతో పోలిస్తే 600 రెట్లు ఎక్కువ పీడనం ఉండే ఈ ప్రాంతాల్లో జలాంతర్గామి తొడుగులోని ప్రతి చదరపు సెంటీమీటర్ 600 కిలోల బరువును తట్టుకోవాల్సి ఉంటుంది. అందుకే దీన్ని అత్యంత దృఢమైన ప్రత్యేకమైన టైటానియం మిశ్రమ లోహంతో తయారు చేశారు.

అతి సంక్లిష్టమైన భారత దేశ వాతావరణ అంచనాల కోసం ఈ ఏడాది నుంచి కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్‌ల వినియోగం మొదలు కానుంది. ఏడాది చివరికల్లా ఇది సిద్ధమవుతుందని అంచనా. 'మిహిర్' వంటి సూపర్ కంప్యూటర్ల సాయంతో ఆరు కిలో మీటర్ల పరిధికి సంబంధించిన వాతావరణ అంచనాలను పది రోజుల ముందే ఇవ్వవచ్చునని భారత వాతావరణ విభాగం చెబుతోంది. వరదల్లాంటి విపత్తుల నుంచి మెరుగైన సన్నద్ధత కలిగి ఉండేందుకు, వ్యవసాయానికీ, పర్యాటక రంగానికీ ఎంతో ఉపయోగపడనుంది ఇది. శిలాజ ఇంధన వినియోగాన్ని వేగంగా తగ్గించాలన్న లక్ష్యం వైపు భారత్ అడుగులేస్తోంది. ఇందుకు తగ్గట్టే సంప్రదాయేతర ఇంధన వనరుల సామర్థ్యంలో భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే నాలుగో స్థానంలో నిలిచింది. పవన విద్యుత్తులో నాలుగో స్థానంలో ఉంటే... సౌరశక్తి సామర్థ్యంలో మనది మూడో స్థానం. అయితే భారతదేశ స్థాపిత విద్యుదుత్పత్తి 482.82 గిగావాట్లలో ఇది సగం కంటే కొంచెం ఎక్కువ. అంతర్జాతీయ ఒప్పందాల ప్రకారం మనం నాలుగేళ్ల ముందుగానే ఈ స్థాయికి చేరుకున్నాం. 'ఒన్ సన్ ఒన్ వరల్డ్, ఒన్ గ్రిడ్' కార్యక్రమం కారణంగా సౌరశక్తి రంగంలో మన పురోగతి ఇకపై కూడా కొనసాగనుంది.

ఏఐ వాడకంతో ఈ ఏడాది టిక్కెట్ల బుకింగ్ మొదలుకొని వాహ నాల రవాణా వరకూ అనేక విషయాలు మరింత సౌకర్యవంతం కానున్నాయి. అతి తక్కువ బడ్జెట్‌తో చైనా సంస్థ అభివృద్ధి చేసిన 'డీప్‌సీక్' వంటివి ఏఐని మరింత వైవిధ్యభరిత అవసరాల కోసం వాడుకునే అవకాశం కల్పించనున్నాయి. స్మాల్ లాంగ్వేజ్ మోడల్స్ వినియోగం కూడా ఈ ఏడాది మొదలయ్యే అవకాశం ఉంది. అంతే కాకుండా... ఇంగ్లీషులో కాకుండా కొరియన్ భాషలోనూ ఏఐ అందుబాటులోకి రావచ్చు.

జన్యుపరమైన తప్పులను వెతకడం కంటే... వాటిని సరిచేయ డంపై ఇటీవలి కాలంలో ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోంది. మన డీఎన్‌ఏలో జరిగే అతి చిన్న మార్పు కూడా వ్యాధులకు కారణ మవుతుందన్నది తెలిసిందే. ఈ మార్పులను సరిచేసేందుకు 'క్రిస్పర్--క్యాస్9' వంటి ఆధునిక జన్యు ఎడిటింగ్ టూల్స్ అందు బాటులోకి వస్తున్నాయి. ప్రస్తుతం ఈ టెక్నాలజీలు ఒకే ఒక్క జన్యువులోని మార్పులను సరి చేసేందుకు ఉపయోగించవచ్చు.

అంతేకాదు క్రిస్పర్ టెక్నాలజీతో అననుకూల వాతావరణాలను కూడా తట్టుకుని పండే పంటలను అభివృద్ధి చేసేందుకు ప్రయ త్నాలు జరుగుతున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టు కోవడంలో, ఆహార భద్రత కోసం ఇది ఎంతో కీలకం. ఇలా ఈ ఏడాది సైన్స్--టెక్నాలజీ రంగంలో అనేక కీలక పరిణామాలు చోటుచేసు కుని మానవ చరిత్రలో మైలురాళ్లు కానున్నాయి.

---

## సభ్యులు బొజ్జ రామకృష్ణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

### -సాంకేతిక పరిజ్ఞానానికి, నైపుణ్యాలను జోడిస్తే అద్భుతాలను సృష్టించవచ్చు-ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమణారావు



**తాడేపల్లిగూడెం, జనవరి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** సాంకేతిక పరిజ్ఞానానికి, నైపుణ్యాలను జోడిస్తే ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చని ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) 20లో రోజులపాటు నిర్వహించనున్న ఎంటర్?ప్రెన్యూర్?షిప్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఈ.ఎస్.డి.పి) వర్క్షాప్, అందర్ ర్యాంపు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఏపీ ఎంఎసచవతీతీచంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ (మంగళగిరి), విశాఖపట్నంలోని ఎంఎసచవతీతీచంఈ టెక్నాలజీ సెంటర్, ఎంఎసచవతీతీచంఈ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ సొసైటీ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ సాధనలో యువత పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఎంటర్?ప్రెన్యూర్?షిప్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లు విద్యార్థుల్లో ఇన్నోవేషన్, స్టార్టప్, స్వయం ఉపాధి దృక్పథాన్ని పెంపొందించే ముఖ్యమైన వేదికలని చెప్పారు. ప్రస్తుత వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి వాటిని పూరించే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును, కెరీర్ ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. తమ విద్యా సంస్థలో ఇప్పటి వరకు 83 ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కార్యక్రమాలు నిర్వహించామని, 35 ఎంఓయులు కుదుర్చుకున్నామని, ఈ విద్యా సంవత్సరంలో రీసెర్చ్, కన్సల్టెన్సీ ద్వారా 10 స్టార్టప్ లను ప్రోత్సహించామని తెలిపారు. ఇది ఎనచవతీతీచటి ఆంధ్రప్రదేశ్ లో ఎంటర్?ప్రెన్యూర్?షిప్, ఇన్నోవేషన్ రంగాల్లో జరుగుతున్న పురోగతికి నిదర్శనమని వివరించారు. ఏపీ నిట్ డీన్ రెసెర్చ్, కన్సల్టెన్సీ, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి మాట్లాడుతూ దేశీయ పరిజ్ఞానం, స్వదేశీ సాంకేతికతలు, బ్రహ్మోస్ వంటి కీలక ప్రాజెక్టుల ఉదాహరణలను ప్రస్తావిస్తూ విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి పరిశ్రమలను ఏర్పాటుచేసే స్థాయికి ఎదగాలని, స్టార్టప్ ల ఏర్పాటుకు కావాల్సిందల్లా సృజనశీలతేనని వివరించారు. ఎంఎసచవతీతీచంఈ టెక్నాలజీ సెంటర్ ట్రైనింగ్ హెడ్, ఈ-ఎస్.డి.పి -ఆరచవతీతీచఎంపి నోడల్ ఆఫీసర్ కే.మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంఎసచవతీతీచంఈ పాత్ర, ప్రభుత్వ మద్దతు పథకాలు, విద్యార్థులకు లభించే అవకాశాలు గురించి వివరించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదివేందుకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తే ఆలోచనా విధానం మెరుగుపడుతుందని, తద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని వివరించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ శ్రీ ఫణీకృష్ణ కర్రి మాట్లాడుతూ ఎంఎసచవతీతీచంఈ ల ఏర్పాటుకు అవసరమైన పారిశ్రామిక, వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించటంతో పాటు వారి ప్రతిభను పెంపొందించుకోవడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోపడతాయని తెలిపారు. ఈ 20 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేస్తామని వివరించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ పి.శంకర్,డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ నరసింహారావు, డాక్టర్ తపస్, డాక్టర్ రాముడుతో పాటు ఏపీ నిట్, శశి, వాసవి ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

---

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

### -కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, జనవరి 20(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** నగరంలో నూతనంగా నిర్మించే బహుళ అంతస్తు భవనాలు తప్పనిసరిగా తగిన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకే నిర్మాణాలు చేపట్టాలని నగరపాలక కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు.మంగళవారం ఉదయం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా దానవాయిపేట, కోరుకొండ రోడ్డులోని పలు భవనాల ప్లాన్లను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో జరిగే అన్ని భవన నిర్మాణాలకు నగరపాలక సంస్థ నుంచి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవన నిర్మాణ దశలోనే వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలనలు చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి నోటీసులు జారీ చేయాలన్నారు.అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం-2025 అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లేదంటే నిబంధనల ప్రకారం ఆయా భవనాలను కూల్చివేయడం తప్పదని కమిషనర్ తెలిపారు.అనంతరం పలు వీధుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్. మూర్తి, ఏసీపీ శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

---

## బిజెపి జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ కు శుభాకాంక్షలు



**రాజమహేంద్రవరం, జనవరి 20(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** నూతనంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నియమితులైన నితిన్ నవీన్ కు జిల్లా తరపున అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ పార్టీకి కృషి చేసే ప్రతి కార్యకర్త భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి తోడ్పడతారని, 2029 ఎన్నికల సమయానికి ప్రతి గ్రామంలో పార్టీ మరింత బలపడేలా కృషి జరుగుతుందని అన్నారు. వారు అందరి నాయకత్వంలో, దేశ అభివృద్ధి కోసం, యువతకు అవకాశాలు సృష్టిస్తూ పని చేస్తారని స్పష్టం చేశారు.రాష్ట్ర కార్యదర్శి బొమ్మల దత్తు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి నాలుగు తరం పాటు కొనసాగించే నాయకత్వ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్తగా ఎన్నికైన సుమారు 100 నాయకులందరికీ వేర్వేరు బాధ్యతలు, టాస్కులు కేటాయించి, పార్టీ కార్యకలాపాల కోసం నిమగ్నం చేసే విధంగా ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మల దత్తు, రేలంగి శ్రీదేవి, ఎనుముల రంగబాబు, పొన్నాల లక్ష్మీ సంతోషి, కాలేపు సాయి, కురగంటి సతీష్, మరుకుత్తి కుమార్ యాదవ్, తగరం సురేష్ బాబు, బండి సత్యప్రసాద్, నాగదేవి మీనాక్షి రెడ్డి, ఇతర పార్టీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

---

## ఉత్తమ బిఎలఓగా స్వాతి



**టి.నర్సాపురం, జనవరి 20 (తెలుగురాష్ట్రం విలేకరి):** వెలగపాడు పంచాయతీ సచివాలయ ఉద్యోగిని సరిపల్లి స్వాతి బెస్ట్ ఎలక్ట్రోల్ ప్రాక్టీస్ అవార్డుకు ఎంపికయ్యారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 25న అవార్డును విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆమెకు అందజేస్తారని తాసిల్దార్ సత్య సాయిబాబా తెలిపారు. అవార్డుకి ఎంపికైన స్వాతిని పలువురు సచివాలయ సిబ్బంది, బిఎలచవతీతీచలు అభినందించారు.

---

## ఘనంగా బొజ్జా రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు



**రాజమహేంద్రవరం, జనవరి 20(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** గోదావరి ఎలక్ట్రికల్ వర్క్స్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ పుట్టినరోజు ఘనంగా జరిగింది. యూనియన్ కమిటీ, వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన గృహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంలో ఆశపు శ్రీనివాస్ మాట్లాడుతూ బొజ్జ రామకృష్ణ భవిష్యత్తులో ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ప్రతి కార్మికుడికి మంచి జరుగాలని, భగవంతుడు ఓపిక ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎంవి జీవి ప్రసాద్, గౌరవ సలహాదారులు బోరా వెంకట గోపాలకృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరవెల్లి గంగ ఆచార్యులు, సెక్రటరీ శ్రీనివాస్ బుజ్జి, జాయింట్ సెక్రటరీ గోవడకొండ బాబు, స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి కామేశ్వరరావు, కోశాధికారి సర్వకోట లక్ష్మణరావు సుదర్శన్ షణ్ముఖం, యూనియన్ ఆర్గనైజర్ చల్లవర ప్రసాద్, యూనియన్ కన్వీనర్ సీమల వీరభద్రరావు మరియు ఇతర కమిటీ సభ్యులు, రాజమహేంద్రవరం ప్లంబర్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కొండపల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ ఈ దలాడ రాంబాబు, కోశాధికారి పసుపులేటి శివరామకృష్ణ పాల్గొన్నారు.

https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక

## మైనర్ యువకులు డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా.

**-వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులదే పూర్తి బాధ్యత.-చింతపల్లి సబ్ డివిజన్ అడిషనల్ ఏఎస్పి నవజ్యోతి మిశ్రా.**



**చింతపల్లి, జనవరి 21 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)** : మైనర్ యువతీ యువకులు వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు కారణమైతే సంబంధిత తల్లిదండ్రులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని చింతపల్లి సబ్ డివిజన్ అడిషనల్ ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా స్పష్టం చేశారు. మంగళవారం చింతపల్లి పోలీస్ స్టేషన్?లోని ఏఎస్పీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ, 516 ఈ జాతీయ రహదారి సహా మండలంలోని ప్రధాన రహదారులపై 18 ఏళ్లు నిండని బాల బాలికలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాల్లో అమాయకులు, యువకులు ప్రాణాలు కోల్పోతుండటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. చట్టాన్ని ధిక్కరిస్తూ మైనర్?లకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపుతున్న తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొందరు యువకులు రేసు డ్రైవింగ్ చేస్తూ అధిక వేగంతో దూసుకెళ్లడం వల్ల పాదచారులు, ఇతర వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ నిర్లక్ష్య ధోరణి ప్రజల ప్రాణ భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతోందన్నారు. రోడ్డు భద్రత విషయంలో పోలీస్ శాఖ ఎలాంటి రాజీ పడబోదని స్పష్టం చేసిన ఏఎస్పీ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర ధ్రువపత్రాలు లేకపోతే వాహనాన్ని వెంటనే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మైనర్ యువతీ యువకులు వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుని తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక తనిఖీలు, విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడతామని, మైనర్ డ్రైవింగ్?పై నిరంతర నిఘా కొనసాగిస్తామని నవజ్యోతి మిశ్రా తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై బాధ్యతగా వ్యవహరించి చట్టానికి సహకరించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన అన్నారు.

## బ్లూటూత్ కాదు..బోరింగ్ కాదు.గుమ్మడికాయ హెడ్‌ఫోన్స్!



**చింతపల్లి, జనవరి 21 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేనప్పటికీ, ఊహాశక్తికి మాత్రం ఎలాంటి పరిమితులు ఉండవని మరోసారి నిరూపించాడు ఓ గిరిజన విద్యార్థి. చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయతీ పరిధిలోని మూలగరువు గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న మర్రి తరుణ్ తన సృజనాత్మక ఆలోచనతో ఉపాధ్యాయులు, విద్యార్థులనే కాదూ చూసిన ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. ఖరీదైన గ్యాడ్జెట్లు కొనుగోలు చేసే స్థోమత లేకపోయినా, గిరిజనులు పండించే సాధారణ గుమ్మడికాయను వినూత్నంగా మలిచి హెడ్?ఫోన్స్?లా తయారుచేసుకుని పాఠశాలకు రావడం అక్కడ ఆసక్తికరంగా మారింది. తొలుత అది నిజమైన హెడ్?సెట్ అనుకున్న విద్యార్థులు, విషయం తెలిసిన తర్వాత చిరునవ్వులు చిందించారు. ఈ దృశ్యం చూసిన ఉపాధ్యాయుడు ఉగ్రంగి వెంకటగిరి సైతం విద్యార్థి ఆలోచనకు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఇది నిజంగా పనిచేసే హెడ్?సెట్ కాదన్న విషయం తెలిసినా, పిల్లల ఊహాశక్తికి మాత్రం ఇది సూపర్ హిట్ అయింది. డౌన్?లోడ్ అవసరం లేదూఆలోచన చాలు! అన్నట్టుగా ప్రకృతిలో లభించే సాధారణ పంటలతోనూ కొత్తగా ఆలోచించవచ్చని ఈ చిన్నారి తన చర్యతో చాటి చెప్పాడు. స్మార్ట్ ఫోన్ యుగంలో స్క్రీన్?లకు అతుక్కుపోతున్న పిల్లల మధ్య సృజనాత్మక ఆటతీరుకు ఈ గుమ్మడికాయ హెడ్?ఫోన్స్ కొత్త నిర్వచనం ఇస్తున్నాయి. గ్రామంలోనే కాకుండా, ఈ దృశ్యాన్ని చూసిన వారు మొబైల్ ఫోన్?లలో చిత్రాలు తీసి షేర్ చేయడంతో సోషల్ మీడియాలోనూ చర్చ మొదలైంది. ఇది నిజమైన ఆర్గానిక్ హెడ్?ఫోన్, ఫుల్ నేచర్ బేస్డ్ టెక్నాలజీ అంటూ నెటిజన్లు సరదా వ్యాఖ్యలు చేస్తున్నారు. పిల్లల సహజమైన ఆలోచనలు, ఆటపాటలలోనే పుట్టే సృజనాత్మకత ఎంత గొప్పదో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. ఖరీదైన ఆటబొమ్మలు లేకపోయినా, ఊహాశక్తి ఉంటే చాలు అన్న సందేశాన్ని విద్యార్థి తరుణ్ తన చిన్న ప్రయత్నంతో పెద్దగా చెబుతున్నాడు. గిరిజన ప్రాంతాల్లోని పిల్లల ప్రతిభకు సరైన ప్రోత్సాహం లభిస్తే, ఇలాంటి సాదాసీదా ఆలోచనలే రేపటి పెద్ద ఆవిష్కరణలుగా మారతాయనే ఆశను ఈ గుమ్మడికాయ హెడ్?ఫోన్స్ కలిగిస్తున్నాయి.

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, జనవరి 20, ( తెలుగు రాష్ట్రం )** రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్ వద్ద జాతీయ రహదారి 216 ఏ అనుసంధానంగా నిర్మించే ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నుంచి అటు అమలాపురం ఇటు బొబ్బర్లంక రహదారులను అనుసంధానం చేసే లూప్ రోడ్డు నిర్మాణం నిమిత్తం పనులు ప్రారంభించామని చెప్పారు. రూ.25 లక్షలతో అభివృద్ధి చేయనున్న ఈ లూప్ రోడ్ నిర్మాణం వల్ల కళా వెంకట్రావు సెంటర్ వద్ద వాహనదారులు పడుతున్న ఇబ్బందులు తొలిగిపోతాయని ఆయన అన్నారు. అనంతరం సెంటర్ వద్ద రహదారుల పరిస్థితులను నిశితంగా పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, కూటమి నాయకులు కె.వి. సత్యనారాయణరెడ్డి, చిలువూరి సతీష్ రాజు, పాలూరి సత్యానందం తదితర కూటమి నాయకులు, గ్రామ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు

**-తొండంగి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో**











**తెలుగు రాష్ట్రం ప్రతినిధి తొండంగి20/01/2026**

పి ఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్లస్ తొండంగి విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం కండక్ట్ చేయడం జరిగింది.మత్తు పదార్థాలు వినియోగం వలన వచ్చే అనర్థాలు, నష్టాలు, ఈవ్ టీజింగ్, శక్తి యాప్, 100, 112 కాల్స్, సైబర్ క్రైమ్, మరియు రోడ్ ప్రమాదం ల నివారణ కు లవ్ ట్రాప్స్ లో పడకూడదనిఅవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.దృశ్య , శ్రవణ విధానం వీడియోల ద్వారా వివరించడం జరిగింది.విద్యార్థుల చేత డ్రగ్స్ వద్దు బ్రో అని ప్రతిజ్ఞ చేయించిన పి ఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ తొండంగి ఎవీ కే. సత్యనారాయణ. కాళీ కుమార్ మరియు స్కూల్ సిబ్బంది డాక్టర్ యువ కిషోర్ ఉపాధ్యాయులు పద్మజ సూరిబాబు శివకుమారి కుసుమ కరిమా అచ్యుతరామయ్య నాగేశ్వరావు తాతాజీ నూకరాజు WPC లక్ష్మీనారాయణమ్మ. WHG మహేశ్వరి పాల్గొన్నారు.



## వాడపల్లి క్షేత్రంలో వేగంగా అభివృద్ధి పనులు

**- కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు**





**ఆత్రేయపురం, జనవరి 20, (తెలుగు రాష్ట్రం)** కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. మంగళవారం దాత తాడి నాగ మోహనరెడ్డి సహకారంతో సుమారు రూ.50 లక్షలకు పైగా వ్యయంతో నిర్మించనున్న నూతన ముఖద్వారానికి కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు శంకుస్థాపన చేశారు. అనంతరం దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావులతో కలిసి ఆలయ ప్రాంగణంలో నిర్మించబోయే నూతన డార్మెటరీ గదుల స్థలాన్ని, వకుళామాత అన్నదాన భవనం నిర్మాణ పనులను, కోనేరు, రథశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే ఏటి గట్టు రోడ్డు అభివృద్ధి పనులు, త్వరలో చేపట్టనున్న నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులతో కలిసి సమీక్షించారు.అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కాసా చాముండేశ్వరి, పెండెం కుమారి, సలాది నాగేశ్వరావు, సరెళ్ళ సరిత, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయిప్రసాద్, శిష్టా సూర్య కుటుంబరావు పాల్గొన్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**-కొత్తపేటలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు-ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల సమర్పణ**



**కొత్తపేట: జనవరి 20( తెలుగు రాష్ట్రం )** స్త్రీల ఆత్మగౌరవానికి ప్రతీకగా వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు నిలిచారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కొత్తపేటలోని అమ్మవారి ఆలయాన్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు కొత్తపేట నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ ఈ సంప్రదాయం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 8న రావులపాలెంలో కోనసీమ రన్

**- చిన్నం తేజారెడ్డి ఆధ్వర్యంలో 10కే, 5కే, 3కే విభాగాల్లో మారథాన్ రన్- ప్రోమో, పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు**






**రావులపాలెం, జనవరి 20 ( తెలుగు రాష్ట్రం)** అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో ప్రముఖ పారిశ్రామికవేత్త చిన్నం తేజారెడ్డి, డాక్టర్ మణిహంస దంపతుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన కోనసీమ రన్ పేరుతో నిర్వహించే మెగా మారథాన్ రన్ లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. మంగళవారం రావులపాలెంలోని చిన్నం తేజారెడ్డి ఉచిత భోజనం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈ మారథాన్ రన్ ప్రోమో సాంగ్, పోస్టర్లను ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తదితరులు విడుదల చేసారు. అనంతరం దీనిలో పాల్గొనే వారి కోసం ఏర్పాటు చేసిన వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ 10కే, 5కే, 3కే విభాగాల్లో నిర్వహించే ఈ పోటీలు ఫిబ్రవరి 8వ తేదీన రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్క్ వద్ద నుంచి ప్రారంభం అవుతుందని, ఈనెల 30వ తేదీ లోగా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్, రన్నింగ్ వంటి శారీరక శ్రమ, వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వయసు ప్రాతిపదికన 18 సంవత్సరాల లోపు, 18 సంవత్సరాల పైన అనే రెండు విభాగాల్లో ఈ రన్ జరుగుతుందన్నారు. గత నెలలో తణుకులో ఇటువంటి కార్యక్రమం జరిగిందని, ఇప్పుడు రావులపాలెంలో కోనసీమ రన్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. తేజా రెడ్డి, డా.మణిహంస దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. సేంద్రీయ వ్యవసాయం చేస్తూ ఆ ఉత్పత్తులతో సొంతంగా వండించి తేజారెడ్డి దంపతులు ప్రతిరోజూ 200 మందికి ఉచితంగా భోజనం పెడుతున్నారని అభినందించారు. అనంతరం ఉచిత భోజనం వడ్డన కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు. రన్ గ్రీన్... బ్రీత్ క్లీన్ నినాదంతో జరగనున్న ఈ కోనసీమ రన్ లో అందరూ రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ రన్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు, చిన్నం శ్రీనివాసరెడ్డి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్టీలు గిన్నెలు అందజేసిన పూర్వపు విద్యార్థులు

**మొగల్తూరు, జనవరి 20 (తెలుగురాష్ట్రం విలేఖరి ):**




మొగల్తూరు మండలం కేపీపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు, విద్యార్థినిలకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నం భోజనం పథకానికి మంగళవారం కేపీపాలెం ఉప సర్పంచ్ బెల్లపుకొండ వెంకట సూర్యనారాయణ (నాని) హై స్కూల్ ఎక్స్ చైర్మన్ బెల్లపు కొండ వెంకట శేషగిరి (గిరి) ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థులు 43 వేలు రూపాయల స్టీలు ప్లేట్లు అందజేశారు. హైస్కూల్ 2005-06 మాదిరెడ్డి శ్రీనివాసు బ్యాచుకు చెందిన పూర్వపు విద్యార్థులు 400 భోజనం స్టీలు ప్లేట్లు ఉచితంగా హైస్కూలు హెచఎవతీతీచం ఇందిర విద్యార్థులకి అందజేశారు.

# వాసవీ మాతకు ఘనంగా లక్ష చామంతి పూజ










**రావులపాలెం, జనవరి 20, ( తెలుగు రాష్ట్రం)**

ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం రావులపాలెంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల్లో జై వాసవి, జై జై వాసవి అనే నినాదాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ భవనంలో తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితుడు బ్రహ్మశ్రీ పెడసెనగంటి సీతారామశర్మ అవధాని బ్రహ్మత్వంలో అమ్మవారికి సామూహిక లక్ష చామంతి పూజ నిర్వహించారు. లలితా సహస్రనామాలతో చామంతి పూలతో పూజ నిర్వహించి మంగళ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది మహిళలు పసుపు చీరలు ధరించి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మన్యం పర్వత వర్ధనరావు, ప్రధాన కార్యదర్శి మండవల్లి నగేష్, జాయింట్ సెక్రెటరీ కడించర్ల నాగరాజు, కోశాధికారి మండవల్లి చిట్టిబాబు, మన్యం భాను, కేశవరపు రంగనాయకులు, చింతలపూడి రామభద్రరావు, సమయమంతుల హనుమంతరావు, తుమ్మలపల్లి వేణుగోపాలకృష్ణమూర్తి, పులవర్తి గోపాలకృష్ణమూర్తి, యలమర్తి కృష్ణ, గాది సత్యనారాయణ, కొల్లేపర నరసింహమూర్తి, బూర్లె సుబ్బారావు, పులవర్తి రాజేంద్ర, సమయమంతుల చైతన్య, ఆకి రామారావు, వెత్స సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్.టి కమిషన్ చైర్మన్



**రంపచోడవరం, జనవరి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలోని భూసిగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ గ్రామ సచివాలయ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్?టి కమిషన్ చైర్మన్ సోల్ల బొజ్జి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశంతో భూసిగూడెం, మాడిసార్ల, వాడపల్లి పంచాయతీలను కలుపుతూ ఈ సచివాలయ కార్యాలయం ఏర్పాటు చేయబడింది. అయితే సచివాలయ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించడం లేదని, మూడు పంచాయతీలకు చెందిన ప్రజలు చైర్మన్ కి ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుల నేపథ్యంలో చైర్మన్ భూసిగూడెం సచివాలయ కార్యాలయాన్ని తనిఖీ చేయగా కార్యాలయ పని వేళల్లో సచివాలయ సిబ్బంది ఎవరూ అక్కడ హాజరు కాలేదని గుర్తించారు. ప్రభుత్వ కార్యాలయ పని సమయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంపై చైర్మన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలోని హాజరు రిజిస్టర్?ను పరిశీలించిన చైర్మన్ సంబంధిత అధికారులు సెలవు నమోదు చేయకుండా విధుల నుండి గైర్హాజరైనట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర ఎస్?టి కమిషన్ చైర్మన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సచివాలయ అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వేసవికి ముందే భీమవరంలో మంచి నీటి కొరత



**అనంతగిరి, జనవరి 20 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

ఈ సంవత్సరంలో వేసవి రాకముందే మంచి నీరు లేక భీమవరం గ్రామ ప్రజలు ఇబ్బందిపడవలసి వస్తుంది. ఈ సంవత్సరం మంచి నీరు చాలా పొదుపుగా వాడుకోవాలేమో అనిపిస్తుంది. వేసవి రాకముందే మంచి నిరు కొరత ఏర్పడుతుంది. మండలంలో గుమ్మకోట పంచాయతీ భీమవరం గ్రామంలో సుమారు వంద కుటుంబలు నివాసం ఉంటున్నాయి. ఈ గ్రామంలో వాటర్ ట్యాంక్ ఎప్పటికప్పుడు మొరయిస్తూ ఉంటుంది. దీనివల్ల గ్రామ ప్రజలకు త్రాగు నీరు సరిగా అందటం లేదు. వేసవి రాకముందే మంచి నీటి కొరత ఏర్పడితే వేసవి వస్తే గెడ్డ నీరే వాడుకోవలసి వస్తుందని గ్రామస్తులు అంటున్నారు. ఈవిషయం గ్రహించిన తార రిసార్ట్స్ యజమాని మంగపతి రాజు గ్రామ ప్రజలకు ప్రస్తుతం మంచి నీరు అందిస్తున్నారు. కనుక పంచాయతీ అధికారులు ముందుస్తుగా ప్రణాళిక తయారు చేయకపోతే పంచాయతీలో ప్రజలు చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది. భీమవరం గ్రామంలో ప్రతి సారి పండగ పూట, మంచి నీరుకు ఇబ్బంది అవుతుంది. గతంలో ఇలాంటి ఇబ్బంది కలగలేదు. గ్రామ ప్రజలు అందరు కొలయి నీరు త్రాగే వారు. ప్రస్తుతం ఎవరు త్రాగటం లేదు. అంటే అర్ధం చేసుకోవచ్చు. కొళాయి ఎలా పడిపోతుంది అని గనుక సంబధిత అధికారులు, నాయకులు వెంటనే స్పందించి భీమవరం గ్రామంలో మంచి నీటి కొరత లేకుండా చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ఎంపీ నెలవల



**నాయుడుపేట, జనవరి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మహత్య దినోత్సవం సందర్భంగా మంగళవారం నాయుడుపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అమృత సరళ దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారులు అమ్మవారికి పూజలు చేసి నెలవల సుబ్రహ్మణ్యం దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని తెలియజేశారు. తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే త్వరలో ప్రారంభం కానున్న పోలవరం ప్రాజెక్టుకు శ్రీ పొట్టి శ్రీరాములు పేరును పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెసల జయరాజ గోపాల్, అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యదర్శి కామర్లపూడి (సురేష్ ) సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు గాదంశెట్టి భాస్కర్, గాదంశెట్టి నాగరాజు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## మలేషియాలో చిక్కుకుపోయిన మహిళకు విముక్తి కల్పించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, జనవరి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

బ్రతుకుతెరువు కోసం మలేషియా వెళ్ళిన మహిళ అక్కడ స్వార్థపరుల చేతుల్లో నలిగిపోయింది. తినడానికి, ఉండడానికి కూడా అవకాశం లేని విధంగా 18 ఏళ్ల పాటు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి నెలకొంది. తాను పడుతున్న ఇబ్బందులను కుటుంబ సభ్యులకు తెలియజేసినా వారు ఏమి చేయలేని నిస్సహాయత. ఎంతోమంది నాయకుల ఇళ్ల చుట్టూ తిరిగి అలిసిపోయి ఇంక మలేషియా నుంచి తమ తల్లిని తీసుకురాములేమని కొడుకులు ఓ నిర్ణయానికి వచ్చేసారు. చీకటిలో మినుకురు పురుగుల తాడేపల్లిగూడెంలో జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను చివరిసారిగా కలుద్దామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన మలేషియాలోని జనసేన నాయకులతో ఫోన్లో మాట్లాడి నియోజకవర్గంలోని భగత్ సింగ్ కాలనీకి చెందిన మహిళా దీనగాథ గురించి తెలియజేయటమే కాకుండా, ఆమెను ఇండియాకు తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని సూచించారు. తక్షణమే రంగంలోకి దిగిన మలేషియాలోని జనసేన నాయకులు ఆమె ఎక్కడుందో వెతికి ఆమెకు అక్కడ న్యాయపరంగా చట్టపరంగా సమస్యలను క్లియర్ చేశారు. అక్కడి నుంచి మహిళను ఇండియాకు సురక్షితంగా పంపించారు. స్వదేశానికి వచ్చిన బాధితురాలు ఉప్పు వెంకటరమణ, ఆమె కుటుంబ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ని స్థానిక క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ తల్లిని మలేసియా నుంచి తాడేపల్లిగూడెం తీసుకు రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమయ్యామని, ఇకఇండియాకు రాలేదేమో అనే స్థితికి వచ్చేసామని, అటువంటి స్థితిలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన సహాయానికి తాము జీవితాంతం రుణపడి ఉంటామంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఎవరైనా ఆపదలో ఉన్నారంటే తక్షణమే స్పందించటంతో పాటు ఖర్చుకు వెనుకాడకుండా పెద్ద మనసుతో పెద్దన్నయ్య పాత్ర పోషిస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సేవలను పలువురు జనసేన నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా జనసేన యువనాయకులు బొలిశెట్టి రాజేష్ ఆమెను తీసుకువచ్చిన విధానాన్ని తీసుకురావడానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మలేషియా జనసైనికులు చూపిన చొరవను వివరించారు. ఆమెతోపాటు ఆమె కుమారులు వచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్, జనసేన భగత్ సింగ్ కాలనీ ఇన్చార్జ్ సురేష్, పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, చెరుకూరి చంద్రశేఖర్, వాడపల్లి సుబ్బరాజు, ఓర్సు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడుగా నితిన్ నబిన్



**జగ్గయ్యపేట, జనవరి 20 (తెలుగురాష్ట్రం విలేకరి):**

బిజెపి జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేశ సేవ లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదగటానికి ఇది ఒక ఉదాహరణ. వారసత్వ రాజకీయాలకు భిన్నంగా బిజెపి పని చేస్తుందని, పార్టీలో నిర్ణయాలు ఎంపిక అన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతాయని బిజెపి శ్రేణులు తెలిపారు. కార్యకర్త నుండి అధ్యక్షుడి వరకు అందరూ కృషితో పనిచేయుట వలన మూడుసార్లు బిజెపి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. భారత్ సోల్జర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీరామ్ సింగ్, జగ్గయ్యపేట భారతీయ జనతా పార్టీ కన్వీనర్, అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు నితిన్ నబీన్ ను అభినందించారు. ఇచ్చిన బాధ్యతను, బిజెపి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విజయవంతంగా పార్టీని ముందుకు నడిపించాలని కోరారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో కూడా ఉండేలా బిజెపి శ్రేణులు చూడాలని శ్రీరామ్ సింగ్ కోరారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల



**ముమ్మిడివరం, జనవరి 21 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

కొత్తలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్?ను ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మంగళవారం ప్రారంభించారు. కీర్తిశేషులు ముదునూరి నాగరాజు, సుబ్బలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం కొత్తలంక గ్రామంలో 73 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, గొల్లకోటి దొరబాబు, గుద్దటి జమ్మి, దాసరి సుమలత, సాయిబాబా, సాగిరాజు సూరిబాబురాజు, హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ జైను, లక్ష్మణ కుమార్, డాక్టర్ బద్రి రమా సత్యనారాయణ, అర్ధాని శ్రీనివాసరావు, నడిమింటి సూర్య ప్రభాకరం, తాడి జానకిరామ్, గేదెల రఘునాథ బాబా, తోలేటి రాంబాబు, గుత్తుల మల్లికార్జునరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విపురి నాగరాజు వర్మ, నడిమింటి సూర్య భాస్కరం, పొత్తూరి నాగ బాబు, పి. రవివర్మ, పొత్తూరి మల్లికార్జున వర్మ, ఎంపీటీసీ గేసాల దుర్గా చందర్రావు, సర్పంచ్ గుత్తుల కళ్యాణి రమణ, దాసరి గంగాధరరావు, మోకా రాజు, మోకా రాంజి భీమారావు కూటమి నాయకులు, కార్యకర్తలు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అడబాల కాశీ విశ్వేశ్వర రావు, కాశి బాబాయ్ మాస్టారు, పెద్దిరాజు, సోమరాజు, మెండి శ్రీనివాస్ లతోపాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండాలమ్మను దర్శించుకున్న తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి



**తాడేపల్లిగూడెం, జనవరి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

మండలంలోని జగన్నాధపురంలో కొలువైన కొండాలమ్మ అమ్మవారి 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జిమంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి కరుణాకటాక్షం, చల్లని దీవెనలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, రైతులు పాడిపంటలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నట్టు వివరించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో బాబ్జికి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిమి రవికుమార్, గంధం సతీష్, మద్దుకూరి ధనరాజ్, సబ్బివిసు కృష్ణమోహన్, ముప్పిడి రమేష్,తానంకి శ్రీనివాస్, పరిమి వీరభద్రరావు మల్లిపూడి కిషోర్, మొగలపు రాజు, బొల్లిన రామకృష్ణ, గూడవల్లి శ్రీనివాస్, వెలిగట్ల రాము, పొనుకుమాటి గంగరాజు, పొట్ల సుబ్బారావు, కొయ్య సురేష్, రాచర్ల వరప్రసాద్, భానుగురి కోటేశ్వరరావు, కాకర్ల కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## అస్మిక తనిఖీ నిర్వహించిన డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ జి.రాణి

**మొగల్తూరు, జనవరి 20 (తెలుగురాష్ట్రం విలేఖరి):**





మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం నరసాపురం డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీమతి జి.రాణి అస్మిక తనిఖీ నిర్వహించారు. సచివాలయం రికార్డ్స్ ను విజిట్ పరిశీలించి మరియు ఎస్డబ్ల్యూపిసి షెడ్ దగ్గర తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా చేయటం జరుగుతుందా లేదా అని వర్మ తయారుచేయడానికి నాడా ఫిట్స్ లో వేట్వేస్ట్ తయారు చేస్తున్నారా లేదా అని డ్రై వేస్ట్ కూడా సేకరిగేషన్ చేస్తున్నారా లేదా లేదని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడ్డాల సూరిబాబు, పంచాయతీ కార్యదర్శి ఎం. సత్యనారాయణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఘనంగా 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు



**కాకినాడ, జనవరి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం కాకినాడ జిల్లా రవాణా, పోలీస్ శాఖల సంయుక్తంగా స్థానిక భానుగుడి సెంటర్ నుంచి బోట్ క్లబ్ వరకు నిర్వహించిన వాక్ థాన్ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి బిందు మాధవ్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై వాక్ థాన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, రహదారి నియమాలపై సరైన అవగాహన లేకపోవడం కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలను ఘనంగా తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదంలో తనకు వరుసకు సోదరుడు హెల్మెట్ ధరించకపోవడం వలననే ప్రమాదంలో మరణించాడని ఈ సందర్భంగా తన కుటుంబంలో జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరు మోటార్ సైకిల్, కారు ఇతర వాహనాల మీద ప్రయాణించేటప్పుడు హెల్మెట్, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రహదారి భద్రతపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జనవరి మాసం అంతా జాతీయ రహదారి భద్రత మాసోత్సవంగా నిర్వహించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వీయ నిర్లక్ష్యం వల్లనే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల వల్లే అధిక సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తూ.చా తప్పకుండా పాటించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎమ్మెల్సీ కరి పద్మశ్రీ మాట్లాడుతూ 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను శిక్షణ భద్రత - సాంకేతికత ద్వారా పరివర్తన అనే నినాదంతో నిర్వహించుకుంటున్నామన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ యువత రహదారి భద్రత అంశాలపై అవగాహన పెంపొందించుకుని రహదారి భద్రతకు మార్గదర్శకులుగా నిలావాలన్నారు. ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, ప్రజలు సమన్వయంతో నిర్వహించిన ఈ రోడ్ సేఫ్టీ వాకథాన్, రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడంలో కాకినాడ జిల్లాలో ఒక ప్రజాఉద్యమంగా రూపుదిద్దుకుందని జిల్లా రవాణా శాఖ అధికారి కె శ్రీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మనీష్ పాటిల్ దేవరాజ్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్ శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కెవివి సత్యనారాయణ, కాకినాడ ఆర్టీవో బీవీ మురళీ కృష్ణ, ఆదిత్య విద్యాసంస్థల విద్యార్థులు, గవర్నమెంట్ ఐటీఐ కళాశాల విద్యార్థులు మెడికవర్ ఆసుపత్రి వైద్యులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ పరిపాలన అధికారిగా యర్రంశెట్టి రాజు



**రంపచోడవరం, జనవరి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** రంపచోడవరం ఐటీడీఏ నూతన పరిపాలన అధికారిగా యర్రంశెట్టి రాజు పదవి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయం పరిపాలన అధికారి ఛాంబర్ లో ఒంటిగంటకు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ నూతన పరిపాలన అధికారి మాట్లాడుతూ జూలై రెండవ తారీకు 2025 సంవత్సరంలో రంపచోడవరం మండల పరిషత్ కార్యాలయములో డిప్యూటీ ఎంపీడీవోగా జాయిన్ అయ్యారు. అదే విధంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశాల మేరకు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ పరిపాలన అధికారిగా ఈ రోజు పదవి బాధ్యతలు స్వీకరించారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో వివిధ రకాలైన సమస్యలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాజెక్టు అధికారి ఆదేశాలు ఎప్పటికప్పుడు తుచా తప్పకుండా పని చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అధికారులు, సిబ్బంది ఐటీడీఏ ద్వారా అమలు చేయుచున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రాజెక్ట్ అధికారి వారి సహకారంతో పని చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నూతన ఐటీడీఏ పరిపాలన అధికారిగా జాయిన్ అయినందుకు ఐటీడీఏ అధికారులు, సిబ్బంది తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# మెప్మా శాఖ కార్మికులపై తీవ్ర నిర్లక్ష్యం

## -ఎలక్ట్రికల్ వర్కర్స్ ఆవేదన ఈ నెలలోనే పరిష్కారం చూపకపోతే ధర్నా : బొజ్జా రామకృష్ణ



**రాజమహేంద్రవరం, జనవరి 20(తెలుగురాష్ట్రం విలేకరి):** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక విక్రమ హాల్ వద్ద ఎలక్ట్రికల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు బొజ్జా రామకృష్ణ మాట్లాడుతూ నగరపాలక సంస్థ, మెప్మా శాఖ 2025 జనవరి నుంచి లోన్లు ఇస్తామని చెప్పి సుమారు 100 గ్రూపులు ఏర్పాటు చేయించుకొని కార్మికులను మోసం చేశాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా ఒక్కో వ్యక్తి నుండి రూ.200 చొప్పున బ్యాంకులో చెల్లింపులు చేయించి, ఐదుగురు కలసి ఒక గ్రూపుగా ఏర్పడితే లక్ష రూపాయల గ్రూప్ లోన్ ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఆ హామీ ఇప్పటివరకు అమలులోకి రాలేదని విమర్శించారు. ఈ విషయంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్?, మెప్మా అధికారులు, సీఓలు, ఆర్పీలకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. పైగా బ్యాంకులు పురుషులకు లోన్లు ఇవ్వమని స్పష్టంగా చెప్పినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ నెలలోనే మెప్మా లోన్లు కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే నగరపాలక సంస్థ గేటు వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. అలాగే కార్మికులు చెల్లించిన మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ ఆశపు శ్రీనివాస్, బుజ్జి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి చట్టం రద్దుకు నిరసనగా సిపిఎం గోడ పత్రిక ఆవిష్కరణ



**కాకినాడ, జనవరి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జీరాంజీ పథకాన్ని తీసుకురావడానికి నిరసనగా సిపిఎం ఆధ్వర్యాన ఇంటింటికీ ఉపాధి' పేరుతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఎం కాకినాడ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్లో సిపిఎం నాయకులు గోడ పత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన జిల్లా వ్యాపితంగా భోగిమంటల్లో జీరాంజీ చట్టం కాపీలను దగ్ధం చేశామని తెలిపారు. పని దినాలు పెంపు పేరుతో గతంలో ఉన్న చట్టాన్ని మార్చామని చెబుతున్నారని, దీనికి చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. వామ పక్షాలుగా తాము 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండు చేస్తున్నామని, వాస్తవంగా ఇప్పుడు 50పనిదినాలు కూడా ఉండటం లేదన్నారు. 304 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఉన్నా ఇప్పుడు కనీసం 220 కూడా రావడం లేదని, వాటిని మెరుగుపర్చాల్సిందిపోయి చట్టాన్ని రద్దు చేశారని అయన విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యాన ఇంటింటికీ ఉపాధి పేరుతో ప్రజలను చట్టైతన్యం చేస్తున్నామని అయన తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికీ కరపత్రం ఇవ్వడంతోపాటు అధికారులకు మహజర్లుఇవ్వనున్నట్లు కరణం ప్రసాదరావు తెలిపారు. వ్యవసాయ కార్మికులు, పేదరైతులు, చేతివృత్తిదారులు వాస్తవాలను గుర్తించి సిపిఎం చేస్తున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కెఎస్ శ్రీనివాస్, ఎం. రాజశేఖర్, టేకుమూడి ఈశ్వరరావు, సి. రమణి, కె. వీరబాబు, కె. సింహాచలం, మేడిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభంజనంగా జనవాణి కార్యక్రమం

## -పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జీలుగుమిల్లి, జనవరి 20 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న గ్రౌండ్?లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం ప్రజా ప్రభంజనంగా మారింది. మండల వ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యేకి అందజేశారు. భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ, విద్యుత్, తాగునీరు, రహదారులు, గృహ నిర్మాణం తదితర అంశాలపై ప్రజలు తమ గోడును వినిపించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శ్రద్ధగా విని సంబంధిత శాఖల అధికారులను అక్కడికక్కడే ఆదేశిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతతో పని చేయాలని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన ధ్యేయం. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను చెప్పుకునే వేదికగా జనవాణి ఉపయోగపడుతోందని ప్రతి అర్జీపై అధికారులు బాధ్యత తీసుకుని పనిచేయాలని సూచించారు. సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు నేను ప్రజలతో పాటు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు చిర్రి శ్రీనివాస్, కుంజా రమేష్, నాలి శ్రీను, పద్దం వెంకటకృష్ణ, గూడపాటి అరుణ్, కోలా మధు, బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, దావీదు, సాంబ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి



**టి.నరసాపురం, జనవరి 20 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మండల పరిధిలోని సాలిగూడం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, ఉపాధిని దెబ్బ కొట్టే 2025 కొత్త ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు పంచుతూ ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రవి, గుడెల్లి వెంకట్రావు మాట్లాడుతూ 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. వామపక్షాల కృషితో ఈ పథకం వచ్చిందని ఉపాధి హామీ చట్టం ప్రతి కుటుంబానికి ఉపయోగపడిందని చెప్పారు. అటువంటి చట్టాన్ని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కార్మికులను అప్పజెప్పేందుకుఈ బిజీ రాంజీ చట్ట తీసుకొచ్చిందని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనికిరాని చట్టంగా అభివర్ణిస్తూ ఉపాధి హామీ కూలీలందరును సోమరిపోతులుగా చిత్రీకరిస్తూ ఉపాధి హామీ చట్టం ఉసురు తీసే విధంగా చర్యలు తీసుకున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 90% ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వాలపై భారం వేయటం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా తొలగించడానికి కుట్ర అన్నారు. ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు కార్యదర్శి మడకం సుధారాణి, మడకం కుమారి, పూసం సూర్యారావు, సర్యం దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నత పాఠశాల మరమ్మతులకు చర్యలు





**ఎటపాక, జనవరి 20 (తెలుగురాష్ట్రం విలేఖరి):** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఉప ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మరో అడుగు ముందుకు వేశారు. మండలంలోని గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారు. పాఠశాల భవనాలు మరమ్మతులు సహా, ఇతరాలు వాటికి సొంత ఖర్చులతో సామగ్రి ఏర్పాటు చేశారు. మండల పరిషత్ జేఈ రామయ్య పాఠశాలను ఎంపీపీ తో పాటు పరిశీలించారు. ఈ సందర్భంగా మంగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పాఠశాలలో కనీస వసతులు కరవయ్యాయన్నారు. నాడు నేడు పథకం నామ మాత్రంగా అమలు చేశారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పనులు త్వరిత గతిని పూర్తి చేయాలని గుత్తేదారు సురేష్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివకనకరాజు, ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు అమవరపు రాము, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, ర్యాగింగ్ వద్దు బ్రో -ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, జనవరి 20(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు మంచి లక్ష్యాలు పెట్టుకొని కష్టపడి చదువుకోవాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక విఎల్?పురంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో 'సే నో టు డ్రగ్స్' అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రగ్స్?, ర్యాగింగ్?, రాష్ డ్రైవింగ్ వంటి చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. బాధ్యతాయుతంగా జీవిస్తూ చదువుపై దృష్టి సారించాలని, అసాంఘిక కార్యకలాపాల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. చదువుకోవడం ద్వారా మాత్రమే మంచి స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటోందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తోందని పేర్కొన్నారు. గతంలో గంజాయి విచ్చలవిడిగా దొరికేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గంజాయి సాగుపై ఉక్కుపాదం మోపి రైతులకు ప్రత్యామ్నాయ పంటలు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్?లు రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పెట్టుబడులు రాబట్టేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులందరికీ త్వరలో ఓటు హక్కు వస్తుందని, 18 ఏళ్లు నిండిన తరువాత బాధ్యతాయుతమైన పౌరులుగా ఉండాలని సూచించారు. మంచి దారిలో నడిస్తే విజయాన్ని తప్పకుండా సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంనగర్ పోలీస్ స్టేషన్ సీఐ బాజీలాల్, ఈగిల్ టీమ్ ఎసచవతీతీచ నరేష్ కుమార్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, ప్రమాదాలు జరిగితే వాహనం ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ద్విచక్ర వాహన ప్రమాదాల్లో మైనర్ల పాత్ర అధికంగా ఉందని తెలిపారు. హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.

# హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం, జనవరి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణాలు చేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్?బెల్ట్ వినియోగించాలని సూచించారు. వేగవంతమైన డ్రైవింగ్?, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని జిల్లా పోలీసులు తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
జనవరి 21
బుధవారం 2026


# ఆటకు గుడ్ బై చెప్పిన సైనా నెహ్వాల్..

## భారత బ్యాడ్మింటన్‌లో ముగిసిన ఒక శకం

- ప్రొఫెషనల్ బ్యాడ్మింటన్?కు వీడ్కోలు పలికిన సైనా నెహ్వాల్
- తీవ్రమైన మోకాలి గాయం కారణంగానే ఈ నిర్ణయం
- సైనా కెరీర్‌ను కొనియాడుతూ యువరాజ్ సింగ్ ట్వీట్
- ఆమె విజయాలు లక్షలాది మందికి స్ఫూర్తి అని ప్రశంస
- హైదరాబాద్ రాకతోనే ఆమె కెరీర్ మలుపు తిరిగిందని వెల్లడి



భారత బ్యాడ్మింటన్ రూపురేఖలను మార్చేసిన దిగ్గజ క్రీడాకారిణి, ఒలింపిక్ పతక విజేత సైనా నెహ్వాల్ తన అద్భుతమైన కెరీర్?కు ముగింపు పలికింది. గత రెండేళ్లుగా తీవ్రమైన మోకాలి నొప్పితో ఆటకు దూరంగా ఉన్న ఆమె, తన శరీరం ఇక ఉన్నత స్థాయి పోటీలకు సహకరించడం లేదని, ప్రొఫెషనల్?గా ఆడలేనని స్పష్టం చేసింది. అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించకపోయినప్పటికీ, తాజాగా ఒక పాడ్?కాస్ట్?లో ఆమె చేసిన వ్యాఖ్యలతో తన ప్రస్థానం ముగిసినట్లు తేలిపోయింది. రిటైర్మెంట్ గురించి ప్రత్యేకంగా ప్రకటించాల్సిన అవసరం లేదనుకుంటున్నానని సైనా పేర్కొంది. ఈ సందర్భంగా భారత క్రికెట్ లెజెండ్ యువరాజ్ సింగ్, సైనాకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆమె కెరీర్?ను ప్రశంసించాడు. "అద్భుతమైన కెరీర్?కు అభినందనలు సైనా! నువ్వు భారత బ్యాడ్మింటన్?ను ముందుకు నడిపి, ఒక తరానికి స్ఫూర్తిగా నిలిచావు. నీ భవిష్యత్తుకు ఆల్ ది బెస్ట్" అని ఎక్స్ లో పోస్ట్ చేశాడు.

**గాయాలతో పోరాటం..**

మోకాలిలోని కార్టిలేజ్ పూర్తిగా దెబ్బతినడం, ఆర్థరైటిస్ సమస్యల వల్లే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సైనా వివరించింది. "ప్రపంచంలో అత్యుత్తమంగా రాణించాలంటే రోజుకు 8 నుంచి 9 గంటలు శిక్షణ తీసుకోవాలి. కానీ ఇప్పుడు గంట, రెండు గంటలకే నా మోకాలు వాచిపోయి, నొప్పి మొదలవుతోంది. ఆ తర్వాత ఆడటం చాలా కష్టంగా మారింది. ఇక నా శరీరాన్ని ఇంతకంటే కష్టపెట్టలేననిపించింది. అందుకే చాలనుకున్నాను" అని ఆమె భావోద్వేగంతో తెలిపింది.

**హైదరాబాద్‌కు రాకతో మారిన జీవితం**

హర్యానాలోని హిస్సార్?లో 1990 మార్చి 17న జన్మించిన సైనా నెహ్వాల్ జీవితం, ఆమె తండ్రి డాక్టర్ హర్వీర్ సింగ్ హైదరాబాద్?కు బదిలీ కావడంతో కీలక మలుపు తిరిగింది. వ్యవసాయ శాస్త్రవేత్త అయిన ఆయన ఉద్యోగ రీత్యా 1998లో హైదరాబాద్?కు మారారు. ఇక్కడ స్థానిక భాష రాకపోవడంతో ఒంటరిగా భావించిన సైనా, తన తల్లి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో బ్యాడ్మింటన్ ఆడటం ప్రారంభించింది. ఆమె ప్రతిభను గుర్తించిన తండ్రి, లాల్ బహదూర్ స్టేడియంలో కోచింగ్?కు పంపించారు. కూతురి శిక్షణ కోసం తన పీఎఫ్ డబ్బును ఖర్చు చేయడమే కాకుండా, ప్రమోషన్లను కూడా వదులుకుని ఆయన చేసిన త్యాగం, సైనాను ప్రపంచ స్థాయి క్రీడాకారిణిగా తీర్చిదిద్దింది.

**అసాధారణ విజయాలు**

2008లో బీజింగ్ ఒలింపిక్స్‌లో క్వార్టర్ ఫైనల్ చేరిన తొలి భారత మహిళగా, అదే ఏడాది వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌గా సైనా చరిత్ర సృష్టించింది. 2009లో ఇండోనేషియా ఓపెన్ గెలిచి, దీఔఖీ సూపర్ సిరీస్ టైటిల్ సాధించిన తొలి భారతీయురాలిగా నిలిచింది. 2010లో ఢిల్లీ కామన్వెల్త్ గేమ్స్?లో స్వర్ణం సాధించింది. ఆమె కెరీర్‌లో అత్యంత ముఖ్యమైన ఘట్టం 2012 లండన్ ఒలింపిక్స్. ఈ పోటీల్లో కాంస్య పతకం గెలిచి, బ్యాడ్మింటన్?లో ఒలింపిక్ పతకం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా రికార్డు సృష్టించింది. 2015లో వరల్డ్ నంబర్ 1 ర్యాంకును అందుకుని, ప్రకాశ్ పదుకొణె తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయురాలిగా చరిత్రకెక్కింది. సైనా తన కెరీర్?లో మొత్తం 24 అంతర్జాతీయ టైటిల్స్ గెలుచుకుంది. బ్యాడ్మింటన్ రంగంలో ఆమె ఘనతలకు గానూ ప్రభుత్వం అర్జున అవార్డు (2009), రాజీవ్ గాంధీ ఖేల్ రత్న (2010), పద్మ శ్రీ (2010), పద్మ భూషణ్ (2016) పురస్కారాలతో సత్కరించింది.ప్రత్యేకంగా రిటైర్మెంట్ ప్రకటన చేయకపోయినా, సైనా మాటలతో భారత బ్యాడ్మింటన్?లో ఒక స్వర్ణయుగం ముగిసినట్లయింది. ఆమె పోరాట పటిమ, విజయాలు లక్షలాది మంది యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయి.

## రెండోరౌండ్‌కు సిన్నర్.. ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్ స్లామ్



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్?లో 2వ సీడ్?, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ శుభారంభం చేశాడు. మంగళవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సిన్నర్ 6-2, 6-1తో తొలి రెండు సెట్లు చేజిక్కించుకున్న అనంతరం జేమ్స్ డక్‌వర్త్(ఫ్రాన్స్?) రిటైరయ్యాడు. దీంతో సిన్నర్ రెండోరౌండ్‌కు చేరాడు. ఎటిపి ఫైనల్లో కార్లోస్ అల్కరాజ్(స్పెయిన్)ను ఓడించిన అనంతరం సిన్నర్? ఆడిన తొలి మ్యాచ్‌లో గెలిచాడు. ఇక 5వ సీడ్ మసెట్టి(ఇటలీ), 16వ సీడ్ మెన్సిక్(గ్రీక్), 15వ సీడ్, రష్యాకు చెందిన ఖచనోవ్, 6వ సీడ్ షెల్టన్(అమెరికా), 31వ సీడ్ సిట్సిపాస్(గ్రీక్) ప్రత్యర్థులను చిత్తుచేసి రెండోరౌండ్?కు చేరారు. సిట్సిపాస్? 4-6, 6-3, 6-2, 6-2తో జపాన్?కు చెందిన షింటారోను, ఫ్రిట్జ్? 7-6(7-5), 5-7, 6-1, 6-3తో ఫ్రాన్స్???కు చెందిన వలెంటిన్?ను చిత్తు చేశారు.

**రైబకినా, ప్లిస్కోవా ముందుకూ**

మహిళల సింగిల్స్?లో 5వ సీడ్?, కజకిస్తాన్?కు చెందిన రైబకినా, చెక్? రిపబ్లిక్?కు చెందిన ప్లిస్కోవా రెండోరౌండ్?కు చేరారు. మంగళవారం జరిగిన తొలిరౌండ్? పోటీలో రైబకినా 6-4, 6-3తో జువాన్?(స్లొవేకియా), ప్లిస్కోవా 7-6(9-7), 6-2తో స్టీఫెన్స్?(అమెరికా)ను ఓడించారు.

## కదం తొక్కిన శ్రీచరణి

ముంబయిపై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం

వడోదర: మహిళల ప్రీమియర్? లీగ్(డబ్ల్యుపిఎల్)లో తెలుగు తేజం, ఢిల్లీ బౌలర్? శ్రీచరణి అద్భుత బౌలింగ్?కి తోడు బ్యాటింగ్‌లో రోడ్రిగ్స్, లీ రాణించడంతో ముంబయి ఇండియన్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం సాధించింది. దీంతో ముంబయి నిర్దేశించిన లక్ష్యాన్ని ఢిల్లీ 19 ఓవర్లలోనే ఛేదించింది. తొలిగా బ్యాటింగ్?కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 154పరుగులు చేయగా.. అనంతరం ఢిల్లీ జట్టు 19 ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసి గెలిచింది. ఛేదనలో ఢిల్లీ కెప్టెన్? రోడ్రిగ్స్ (51నాటౌట్), లీ(46)కి తోడు షెఫాలీ(29) బ్యాటింగ్‌లో రాణించారు. అంతకు ముందు ముంబయి ఇండియన్స్?కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు సజన(9), మాథ్యూస్?(12) నిరాశపరిచారు. దీంతో ముంబయి 21 పరుగులకే 2వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో కెప్టెన్? హర్మన్?ప్రీత్?(41), స్కీవర్? బ్రంట్?(65 నాటౌట్?) కలిసి 2వ వికెటకు 78పరుగులు జతచేశారు. వీరిద్దరు మినహా.. మరే బ్యాటర్? ముంబయి జట్టులో రాణించలేదు. క్యారీ(12), అమన్?జ్యోత్? కౌర్?(3) స్వల్ప స్కోర్లకే పెవీలియన్?కు చేరారు. సంస్కృతి గుప్తా(10నాటౌట్?) క్రీజ్?లో నిలిచింది. ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్? చేయడంతో ముంబయి బ్యాటర్ల పరుగులు రాబట్టేందుకు చెమటోడ్చాల్సి వచ్చింది. శ్రీచరణి మూడు వికెట్లకు తోడు మారిజానే కాప్?, నందిని శర్మ ఒక్కో వికెట్?తో రాణించారు.



**వైష్ణవి శర్మకు చోటు..**

ముంబయి ఇండియన్స్? మహిళల జట్టులో వైష్ణవి శర్మకు చోటు లభించింది. గాయపడ్డ కమిలిని స్థానంలో ఆమె చోటు దక్కించుకుంది. ముంబయి ఇండియన్స్? ఫ్రాంచైజీ మంగళవారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. గత ఏడాది శ్రీలంకతో జరిగిన టి20 సిరీస్?తో అంతర్జాతీయ క్రికెట్?లో అరంగేట్రం చేసిన వైష్ణవి శర్మ 2025లో అండర్?-19 టి20 ప్రపంచకప్? గెలిచిన భారతజట్టులో సభ్యురాలు. డబ్ల్యుపిఎల్? మినీ వేలంలో వైష్ణవి శర్మను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు.

**స్కోర్లు(సంక్షిప్తంగా)..**

ముంబయి : 154/5 (20 ఓవర్లలో)
(స్కీవర్? బ్రంట్? (65నాటౌట్?); కౌర్?(41)
శ్రీచరణి (3/33), మారిజానే కాప్? (1/8)
ఢిల్లీ : 155/3(19 ఓవర్లలో)
జెమీమా రోడ్రిగ్స్? (51నాటౌట్?), లీ (46);
వైష్ణవి శర్మ (1/21)

## సిరీస్ ఓటమి.. రోహిత్, కోహ్లీలకు బిగ్ షాక్ ఇవ్వనున్న బీసీసీఐ

**టీమిండియా దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు భారత క్రికెట్ నియంత్రణ మండలి గట్టి షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. 2026 కొత్త సెంట్రల్ కాంట్రాక్టులలో వీరిద్దరి గ్రేడ్‌ను తగ్గించి, జీతాల్లో కోత విధించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్‌కే పరిమితమైన వీరిపై ఈ నిర్ణయం ఏ మేరకు ప్రభావం చూపుతుందో ఇప్పుడు చూద్దాం.**



సిరీస్ ఓటమి.. రోహిత్, కోహ్లీభారత క్రికెట్ చరిత్రలో తిరుగులేని ముద్ర వేసిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు సంబంధించిన ఒక చేదు వార్త ఇప్పుడు క్రీడా లోకంలో హాట్ టాపిక్‌గా మారింది. 2026 సంవత్సరానికి సంబంధించి బీసీసీఐ ప్రకటించనున్న వార్షిక ఒప్పందాల్లో ఈ స్టార్ ప్లేయర్ల హోదాను తగ్గించే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

**'ఏ ప్లస్' కేటగిరీ రద్దు**

అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ బీసీసీఐకి కొన్ని కీలక ప్రతిపాదనలు చేసింది. దీని ప్రకారం, ప్రస్తుతం ఉన్న 'ఏ ప్లస్' (+ఖీుంవ ాాం) కేటగిరీని పూర్తిగా రద్దు చేసి, కేవలం ఏ, బీ, సీ (ఆా, దీ, జ) గ్రేడ్‌లను మాత్రమే ఉంచాలని భావిస్తున్నారు. ప్రస్తుతం 'ఏ ప్లస్' కేటగిరీలో ఉన్న ప్లేయర్లకు ఏడాదికి రూ. 7 కోట్ల జీతం అందుతోంది. ఒకవేళ ఈ గ్రేడ్ రద్దయితే, సీనియర్ ఆటగాళ్లు రోహిత్, కోహ్లీలు గ్రేడ్ 'బీ'కి పడిపోయే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.

**ఎందుకు ఈ నిర్ణయం**

సాధారణంగా మూడు ఫార్మాట్లు (టెస్టులు, వన్డేలు, టీ20లు) ఆడే ఆటగాళ్లకు బీసీసీఐ అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 'ఏ ప్లస్' గ్రేడ్ ఇస్తుంది.

అసాధ్యమైన రికార్డు భయ్యో.. సచిన్ 100 సెంచరీల కంటే డేంజరస్

రిటైర్మెంట్ ప్రభావం: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఇప్పటికే టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు.

ఫార్మాట్ పరిమితి: ప్రస్తుతం వీరు కేవలం వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్నారు.

నిబంధనలు: కేవలం ఒక ఫార్మాట్‌కే పరిమితమైన ఆటగాళ్లకు టాప్ గ్రేడ్ ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని సెలక్టర్లు భావిస్తున్నారు.

**జీతాల్లో భారీ కోత..**

ప్రస్తుతం రోహిత్, కోహ్లీలు ఏటా రూ. 7 కోట్లు అందుకుంటున్నారు. ఒకవేళ వీరిని గ్రేడ్ 'ఏ' (రూ. 5 కోట్లు) లేదా గ్రేడ్ 'బి' (రూ. 3 కోట్లు)కి డిమోట్ చేస్తే, వీరి ఆదాయంలో రూ. 2 కోట్ల నుంచి రూ. 4 కోట్ల వరకు కోత పడే అవకాశం ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా వంటి మూడు ఫార్మాట్లు ఆడే ప్లేయర్లు మాత్రమే టాప్ లిస్టులో కొనసాగనున్నారు.

**శుభ్‌మన్ గిల్‌కు జాక్‌పాట్.. !**

ఒకవైపు సీనియర్లకు నిరాశ ఎదురవుతుంటే, యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌కు మాత్రం ప్రమోషన్ లభించనుంది. ప్రస్తుతం మూడు ఫార్మాట్లలోనూ రాణిస్తూ, టెస్ట్, వన్డే కెప్టెన్సీ రేసులో ఉన్న గిల్‌ను టాప్ కేటగిరీకి ప్రమోట్ చేయాలని బీసీసీఐ యోచిస్తోంది. అలాగే రిషబ్ పంత్ కూడా తిరిగి అగ్రశ్రేణి గ్రేడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది.

● కివీస్‌పై ఓటమి ఎఫెక్ట్..

# అగార్కర్, గంభీర్‌ల స్కెచ్.. టీమిండియా నుంచి ముగ్గురు ఔట్

**న్యూజిలాండ్‌తో జరిగిన స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌లో టీం ఇండియా 2-1 తేడాతో ఓటమి పాలైంది. ఇది భారత క్రికెట్‌లో ఎంపిక గురించి కొత్త చర్చకు దారితీసింది. సిరీస్‌కు ముందు భారత జట్టు బలంగా ఉందని భావించినందున స్వదేశంలో ఈ ఓటమి చాలా ఆశ్చర్యకరంగా ఉంది. కొన్ని మ్యాచ్‌లలో వ్యక్తిగత ప్రదర్శనలు స్పష్టంగా కనిపించినప్పటికీ, జట్టుగా సమతుల్యత, స్థిరత్వం లేకపోవడం స్పష్టంగా కనిపించింది. భారత జట్టు ఇప్పుడు జులైలో ఇంగ్లాండ్‌తో కీలకమైన వన్డే సిరీస్‌ను ఆడనుంది. ఇది 2027 వన్డే ప్రపంచ కప్‌నకు సన్నాహాల్లో కీలకమైన దశగా పరిగణిస్తున్నారు. ఇటువంటి సందర్భంలో, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ కొన్ని ముఖ్యమైన, కఠినమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇటీవలి ప్రదర్శనల ఆధారంగా, ఈ ముగ్గురు ఆటగాళ్లను ఇంగ్లాండ్ పర్యటనకు జట్టు నుంచి తొలగించవచ్చని నమ్ముతున్నారు.**

ఇంగ్లాండ్ వన్డే సిరీస్ ముందు రవీంద్ర జడేజా, ప్రసిద్ధ్ కృష్ణ, నితీష్ కుమార్ రెడ్డిలు ఎక్కువగా ప్రశ్నార్థకమైన ఆటగాళ్లలో ఉన్నారు. రవీంద్ర జడేజా అనుభవం నిస్సందేహంగా జట్టుకు కీలకం. కానీ, న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో, అతను బంతితో ప్రభావం చూపడంలో లేదా బ్యాట్‌తో జట్టును ఇబ్బందుల నుంచి రక్షించడంలో విఫలమయ్యాడు. ప్రసిద్ధ్ కృష్ణ అద్భుతమైన పేస్ అటాక్ అందిస్తాడని భావించారు. కానీ, అతని లైన్ అండ్ లెంగ్త్, ఎకానమీ రేట్ నిరంతరం ఆందోళనకరంగానే ఉన్నాయి. అదే సమయంలో నితీష్ కుమార్ రెడ్డిని సంభావ్య ఆల్ రౌండర్‌గా చూశారు. కానీ, ఈ సిరీస్‌లో అతను తనను తాను పూర్తిగా నిరూపించుకోలేకపోయాడు. ఇంగ్లాండ్ వంటి పరిస్థితుల్లో తక్షణ ప్రభావం చూపగల ఆటగాళ్లపై సెలెక్టర్లు (అజిత్ అగార్కర్) ఇప్పుడు దృష్టి సారించాడు. అందుకే ఈ ముగ్గురిని జట్టులోకి తీసుకోవడం ఖాయం అని భావిస్తున్నాడు.

**ఈ ముగ్గురు ఆటగాళ్ళు తిరిగి రావచ్చు..**

ఈ మార్పుల మధ్య, కొంతమంది పెద్ద పేర్లు టీమ్ ఇండియాలోకి తిరిగి వచ్చే అవకాశం కూడా పెరుగుతోంది. అక్షర్ పటేల్ తన పొదుపు బౌలింగ్, ఉపయోగకరమైన లోయర్-ఆర్డర్ బ్యాటింగ్ కారణంగా సెలెక్టర్ల అంచనాలకు అనుగుణంగా ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ఇది కాకుండా, హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ పూర్తిగా బాగానే ఉంటే, ఇంగ్లాండ్ పర్యటనకు అతను తిరిగి రావడం దాదాపు ఖాయం. ఎందుకంటే, బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ మ్యాచ్ గమనాన్ని మార్చగల సామర్థ్యం అతనికి ఉంది. అత్యంత ముఖ్యమైన పునరాగమనం జస్ప్రీత్ బుమ్రా కావచ్చు. అతని ఉనికి భారత ఫాస్ట్ బౌలింగ్ దాడికి తోడ్పడటమే కాకుండా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్‌పై ప్రారంభ ఒత్తిడిని కూడా పెంచుతుంది. ఈ ముగ్గురు ఆటగాళ్ల పునరాగమనం టీమ్ ఇండియా సమతుల్యతను గణనీయంగా బలోపేతం చేస్తుంది.



**ఇంగ్లాండ్ పర్యటన వన్డే షెడ్యూల్..**

ఇంగ్లాండ్ పర్యటనలో భారత జట్టు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. తొలి వన్డే జులై 14న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతుంది. రెండో వన్డే జులై 16న కార్డిఫ్‌లోని సోఫియా గార్డెన్స్‌లో జరుగుతుంది. ఈ సిరీస్‌లో మూడో, నిర్ణయాత్మక మ్యాచ్ జులై 19న లండన్‌లోని చారిత్రాత్మక లార్డ్స్ క్రికెట్ మైదానంలో జరగనుంది. ఈ సిరీస్ భారత జట్టుకు ప్రతిష్టాత్మకమైనది మాత్రమే కాకుండా, రాబోయే సంవత్సరాల్లో వన్డే జట్టు దిశను కూడా నిర్ణయించగలదు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక




## రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి..

చిరంజీవి నటించిన 'మన శంకరవరప్రసాద్? గారు' చిత్రం భారీ విజయం అందుకున్న సందర్భంగా చిరంజీవి తెలుగు ప్రేక్షకులు, అభిమానులకు కృతజ్ఞతలు చెబుతూ ఓ ఎమోషనల్? పోస్ట్? పెట్టారు. దశాబ్దాలుగా తన వెంట నిలబడిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. 'మన శంకరవరప్రసాద్? గారు' చిత్రానికి ప్రేక్షక దేవుళ్లు చూపిస్తున్న ఆదరణ, అపూర్వమైన విజయాన్ని చూస్తుంటే నా మనసు కృతజ్ఞత భావనతో నిండిపోతోంది. నేను ఎప్పుడూ చెప్పేది నమ్మేది ఒక్కటే. నా జీవితం మీ ప్రేమాభి మానాలతో ముడిపడింది. మీరు లేనిదే నేను లేను. ఈ రోజు మళ్లీ అదే నిజమని మీరు నిరూపించారు. ఈ విజయం పూర్తిగా నా ప్రియమైన తెలుగు ప్రేక్షకులది, నా ప్రాణసమానమైన అభిమానులది, నా డిస్ట్రిబ్యూటర్లది, సినిమాకు ప్రాణం పెట్టి పనిచేసిన ప్రతి ఒక్కరిది. ముఖ్యంగా దశాబ్దాలుగా నా వెంట నిలబడి ఉన్నవారందరిది. వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్?, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం. ఈ బ్లాక్?బస్టర్? విజయం వెనుక ఎంతో కృషి చేసిన మా దర్శకుడు హిట్? మెషీన్? అనిల్? రావిపూడికి, నిర్మాతలు సాహు, సుస్మితలకు, అలాగే మొత్తం టీమ్? అందరికీ, నాపై మీరందరూ చూపిన అచంచలమైన నమ్మకానికి ధన్యవాదాలు. ఈ సంబరాన్ని అలాగే కొనసాగిద్దాం. మీ అందరికీ ప్రేమతో లవ్? యూ ఆల్?. మీ చిరంజీవి' అని పేర్కొన్నారు.

## అర్జున్ దాస్ 'కాన్ సిటీ'



అర్జున్ దాస్, అన్నా బెన్ జంటగా నటిస్తున్న తాజా చిత్రానికి 'కాన్ సిటీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను లోకేష్ కనగరాజ్ సోషల్ మీడియా వేదికగా లాంచ్ చేస్తూ చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. పవర్ హౌస్ పిక్చర్స్ నిర్మాణంలో హరీష్ దురైరాజ్ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో యోగి బాబు, సీనియర్ నటి వడివుక్కరసి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చైల్డ్ ఆర్టిస్ట్ అకిలన్ ఒక ముఖ్య భూమికను పోషిస్తున్నారు. ఈ సినిమా షఉటింగ్ 80 శాతం పూర్తయింది. మంగళూరు, చెన్నై, ముంబై నగరాల్లో కీలక షెడ్యూల్స్ ముగించుకున్న ఈ చిత్రం, తమిళంతో పాటు తెలుగులోనూ ఒకేసారి విడుదల కానుంది.

## హీరో అల్లరి నరేష్ ఇంట విషాదం



హైదరాబాద్? : టాలీవుడ్? హీరో 'అల్లరి' నరేష్? ఇంట విషాదం నెలకొంది. ఆయన తాతయ్య, దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ తండ్రి ఈదర వెంకట్రావు (90) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో పాటు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వెంకట్రావు మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన భార్య వెంకటరత్నం 2019లో మరణించారు. వెంకట్రావుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ. ఆయన 2011లో మృతి చెందారు. ప్రముఖ నటులు అల్లరి నరేష్?, ఆర్యన్? రాజేశ్? ఆయన కుమారులే. వెంకట్రావు అంత్యక్రియలు ఈరోజు సాయంత్రం 4 గంటలకు నిడదవోలు మండలం కోరుమామిడిలో జరగనున్నాయి.

## కంప్లీట్ ఎంటర్ టైనర్ గా రానున్న "క్రేజీ కల్యాణం"




నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. ఈ రోజు వెర్సటైల్ యాక్టర్ వీకే నరేష్ బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్ లో పర్వతాలు అనే పాత్రలో ట్రెడిషనల్ గా వీకే నరేష్ ఆకట్టుకుంటున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో "క్రేజీ కల్యాణం" సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి "క్రేజీ కల్యాణం" సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. నటీనటులు -- నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి, తదితరులు

## 'గద్దర్' అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం




తెలంగాణ ఫిల్మ్? డెవలప్మెంట్? కార్పొరేషన్? ఈ ఏడాది 'గద్దర్?' అవార్డు దరఖాస్తులకు ఆహ్వానం పలికింది. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్? 31 వరకు నిర్మించిన చిత్రాలకు అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని జీవో విడుదలచేసింది. ఈ సారి 17 విభాగాల్లో ఈ అవార్డులు ఇవ్వబోతున్నారు. కొత్త అవార్డులు కూడా ప్రవేశపెట్టబోతున్నారు. ఉత్తమ సామాజిక సందేశ చిత్రానికి ప్రత్యేక అవార్డు, మరో ప్రత్యేక విభాగంలో డా. సి. నారాయణరెడ్డి అవార్డు ఇవ్వనున్నామని, ఈ నెల 21 నుంచి 31 వరకు అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఫిల్మ్? డెవలప్మెంట్? కార్పొరేషన్? (ఙ్లఖీఇజ) తెలిపింది.

## తొలి షెడ్యూల్‌లో 'చీన్ టపాక్ డుం డుం'

గవిరెడ్డి శ్రీను కథానాయకుడుగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'చీన్? టపాక్? డుం డుం' సినిమా షఉటింగ్? ప్రారంభమైంది. అమెజాన్? ప్రైమ్? 'హిట్?' సిరీస్?లు, 'కుమారి శ్రీమతి', 'శుభం' ద్వారా నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రచయిత-నటుడు గవిరెడ్డి శ్రీను కెరీర్?లో కొత్త మలుపుకి ఈ ఈ సినిమా శ్రీకారం చుట్టింది. ఆద్యంతం వినోదాత్మక చిత్రంగా ఈ చిత్రం తెరకెక్క నుందని చిత్ర నిర్మాతలు ప్రకటించారు. ఇటీవల షఉటింగ్? ప్రారంభ కార్యక్రమానికి కథానాయిక సమంత, దర్శకులు మల్లిడి వశిష్ఠ, గోపిచంద్? మలినేని, నందిని రెడ్డి, బివిఎస్? రవి, గౌతమి తదితరులు హాజరై చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రాన్ని శ్రీను నాగులపల్లి నిర్మిస్తున్నారు. విలేజ్? టాకీస్? ప్రొడక్షన్స్?లో ఈ సినిమా తెరకెక్కనున్న మొదటి సినిమా ఇదే. ఈ చిత్రానికి వై.ఎన్? లోహిత్? దర్శకత్వం వహిస్తున్నారు. కథానాయిగా బ్రిగిడా సాగా నటిస్తున్నారు.



## నన్ను కాపాడటానికి ఎవరూ లేరు: రేణు దేశాయ్

- తన తప్పు లేకపోయినా తనను విమర్శిస్తున్నారన్న రేణు
- నేను నమ్మే భగవంతుడికే నా బాధ చెప్పుకుంటానని వ్యాఖ్య
- వీధి కుక్కల విషయంలో తన పోరాటం కొనసాగుతుందన్న రేణు



వీధి కుక్కలను చంపడంపై గళమెత్తిన నటి రేణూ దేశాయ్? మరోసారి భావోద్వేగంగా స్పందించారు. తనను కాపాడటానికి ఎవరూ లేరంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్?గా మారింది. ఈ అంశంపై తాను చేసిన వ్యాఖ్యలకు తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయని, అయినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని రేణు స్పష్టం చేశారు. కాశీలో గంగానదిలో బోటింగ్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన ఆమె, "నన్ను కాపాడటానికి అమ్మానాన్న, అన్నయ్య, భర్త ఎవరూ లేరు. అయినా నా తప్పు లేకపోయినా ఎంతోమంది నన్ను విమర్శిస్తున్నారు. వాటికి తిరిగి సమాధానం చెప్పే ఉద్దేశం నాకు లేదు. నేను నమ్మే భగవంతుడికే నా బాధ చెప్పుకుంటాను. ఆయన నా ప్రార్థనలు వింటాడన్న విశ్వాసం ఉంది. నేను తరచూ కాశీకి ఎందుకు వస్తానో ఇప్పుడు అర్థమవుతుందేమో" అంటూ భావోద్వేగంగా రాసుకొచ్చారు. అలాగే వీధి కుక్కల విషయంలో తన పోరాటం కొనసాగుతుందని రేణూ మరోసారి స్పష్టం చేశారు. "నేను ఎప్పుడూ నా వ్యక్తిగత హక్కుల కోసం పోరాడలేదు. కానీ, కొన్ని కుక్కల తప్పు కారణంగా వందల సంఖ్యలో వాటిని చంపడం సరైన నిర్ణయం కాదు. ఈ విషయాన్ని సమాజం అర్థం చేసుకునే వరకూ నా పోరాటం ఆగదు" అని తేల్చిచెప్పారు. తాను ఒక రాజకీయ పార్టీలో చేరనున్నట్లు వచ్చిన వార్తలను కూడా ఆమె ఖండించారు. తనకు అలాంటి ఉద్దేశం ఏమాత్రం లేదని స్పష్టతనిస్తూ, ఇది పూర్తిగా జంతు హక్కుల కోసం చేస్తున్న పోరాటమేనని రేణూ దేశాయ్ పేర్కొన్నారు.

## నా గురించి వచ్చే వార్తలను చూసి నవ్వొస్తుంది: హేమ

**కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నానన్న హేమ**
**ఎవరికీ తలవంచకుండా జీవించడమే తనకు ముఖ్యమని వ్యాఖ్య**
**జీవనం కష్టమైతే దోశల బండి పెట్టుకుని బతుకుతానన్న హేమ**

టాలీవుడ్ నటి హేమ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. క్యారెక్టర్ ఆర్టిస్ట్?గా, కమెడియన్?గా తనదైన శైలితో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. ఒకప్పుడు ఆమె లేని సినిమా లేదంటే అతిశయోక్తి కాదు. అంత బిజీగా ఆమె ఉండేది. ముఖ్యంగా బ్రహ్మానందంతో ఆమె చేసిన సినిమాలు ప్రేక్షకులను విపరీతంగా అలరించాయి. ప్రస్తుతం అవకాశాలు తగ్గినప్పటికీ అప్పుడప్పుడూ సినిమాల్లో కనిపిస్తోంది. సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్?గా ఉంటోంది. ఇటీవల ఓ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హేమ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాజోలు వంటి పట్టణం నుంచి మధ్యతరగతి నేపథ్యంతో వచ్చి ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం వెనుక ఎదుర్కొన్న కష్టాలను ఆమె ఈ సందర్భంగా గుర్తుచేసుకుంది. కెరీర్ ప్రారంభంలో ఎన్నో అవమానాలు, నిరాకరణలు ఎదురైనప్పటికీ ఒక్కరోజు కూడా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదని తెలిపింది. తన ఆర్థిక పరిస్థితిపై వచ్చే వార్తలను చూసి నవ్వొస్తుందని... ఎన్ని కోట్ల ఆస్తి ఉందన్నది కాదు, ఎవరికీ తలవంచకుండా జీవించడమే తనకు ముఖ్యమని హేమ స్పష్టం చేసింది. రేపు సినిమాలు లేకపోయినా, జీవనం కష్టమైనా ఒక దోశల బండి పెట్టుకుని బతుకుతాను కానీ ఎవరి దగ్గర చేయి చాచను అంటూ ధైర్యంగా చెప్పింది. సమాజంలో కష్టకాలంలో ఆదుకునేవారికంటే దూరమయ్యేవారే ఎక్కువని, అయితే తన స్వభావాన్ని ఇష్టపడే వారు ఆడపడుచులా గౌరవిస్తారని తెలిపింది.



## ఉత్కంఠను రేపుతున్న క్రైమ్ థ్రిల్లర్ ..

**'చీకటిలో' శోభిత ధూళిపాళ నుంచి 'చీకటిలో'**
**సురేశ్ ప్రొడక్షన్స్ వారి సినిమా**
**క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో నడిచే కథ**

ఈ నెల 23 నుంచి అమెజాన్ ప్రైమ్ లో శోభిత ధూళిపాళ ప్రధానమైన పాత్రను పోషించిన తెలుగు క్రైమ్ థ్రిల్లర్ 'చీకటిలో'. చాలా గ్యాప్ తరువాత శోభిత చేసిన తెలుగు సినిమా ఇది. థియేటర్లలో కాకుండా నేరుగా ఈ సినిమాను ఓటీటీలో స్ట్రీమింగ్ చేస్తున్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి ఈ సినిమా 'అమెజాన్ ప్రైమ్' లో అందుబాటులోకి రానుంది. ఈ సినిమాను సురేశ్ ప్రొడక్షన్స్ వారు నిర్మించడం విశేషం. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన ఈ సినిమాను, తెలుగుతో పాటు ఇతర భాషల్లోను వదులుతున్నారు. ఈ సినిమాలో 'సంధ్య' అనే పాత్రలో శోభిత కనిపించనుంది. రియల్ క్రైమ్ స్టోరీస్ ను గురించి చెప్పే ఒక కాన్సెప్ట్ తో ఆమె 'చీకటిలో' అనే ఒక పాడ్ కాస్ట్ ను మొదలుపెడుతుంది. ఈ నేపథ్యంలో హైదరాబాదులో యువతుల హత్యలు వరుసగా జరుగుతూ ఉంటాయి. సైకో కిల్లర్ చీకటిలో తాను అనుకున్న పనిని చాలా పకడ్బందీగా పూర్తి చేస్తూ ఉంటాడు. జరుగుతున్న హత్యలలో తన మార్క్ ఉండేలా చూసుకుంటాడు. అదే పద్ధతిలో ఆ కిల్లర్ సంధ్య దగ్గర పనిచేసే యువతిని హత్య చేస్తాడు. దాంతో ఆ నేరస్థుడిని తానే పట్టుకోవాలనే నిర్ణయానికి సంధ్య వస్తుంది. అందుకోసం ఆమె ఎలాంటి పథకం వేస్తుంది? సైకో కిల్లర్ ను పట్టుకునే విషయంలో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటుంది? ఆమెకి తెలిసే నిజాలేమిటి? అనేది కథ. విశ్వదేవ్ రాచకొండ .. చైతన్య వరలక్ష్మి .. ఈషా చావ్లా .. ఆమని .. ఝాన్సీ తదితరులు కీలకమైన పాత్రలను పోషించారు. ఈ క్రైమ్ థ్రిల్లర్ ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి మరి.




TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339